మానేరు **జనత**®

తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక

27.2.2026 శుక్రవారం Friday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 309 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar



సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..
ప్రోత్సాహకులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్


## జింబాబ్వేపై భారత్ భారీ విజయం



7

## ఇజ్రాయెల్-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం




- యూపీఐ పేమెంట్స్ విషయంలో ఇరు దేశాల మధ్య ఎవోయూ
- ఏఐ, వ్యవసాయం తదితర రంగాల్లో ఒప్పందాలు
- ఇజ్రాయిల్ పర్యటనలో ప్రధాని మోడీ ప్రకటన
- త్వరలోనే ఇండియా వస్తానన్న నెతన్యాహు

ఇజ్రాయెల్-భారత్ మధ్య త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరనుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. అలాగే ఇజ్రాయెల్‌లో కూడా త్వరలో యూపీఐ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ మేరకు యూపీఐ పేమెంట్స్ విషయంలో ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. యూపీఐ పేమెంట్స్‌తో పాటు ఏఐ, వ్యవసాయం తదితర రంగాల్లో ఒప్పందాలు కుదిరాయి.

వివరాలు 4లో

## ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

**వసలదారుల పట్ల అనుసరిస్తున్న విధానంపై కోర్టు ఆగ్రహం**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఆ దేశ న్యాయస్థానాల్లో వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ప్రపంచ దేశాలపై సుంకాల విషయాల ఇప్పటికే కోర్టు నుంచి వ్యతిరేక తీర్పు రాగా.. తాజాగా వలసదారుల విషయంలోనూ అదే అనుభవం ఎదురైంది.

4



# వంద నియోజకవర్గాల్లో పబ్లిక్ స్కూళ్లు

## భారతీయ విద్యాభవన్ తరహాలో పాఠశాలలు

- పైలెట్ ప్రాజెక్టు తరహాలో నియో జకవర్గంలో ఒకటి
- ఆరుట్ల పాఠశాల తరహాలో సకల వసతులు, రవాణా సౌకర్యం
- క్యూర్‌లో ఏడాదిలో సకల వసతు లతో ప్రభుత్వ పాఠశాలలు సిద్ధం
- 99 రోజులపోగ్రాంలో వారంరోజు లు పాఠశాల, కళాశాలల్లో కార్యక్ర మాలు
- ఏఐ సాంకేతికపై ఉపాధ్యాయు లు, లెక్చరర్లకు స్వల్పకాలిక శిక్షణ
- ప్రాథమిక నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్
- విశ్వవిద్యాలయాలకు నిధులపై నివేదిక సమర్పించండి
- విద్యాశాఖపై సమీక్షలో ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**జనతా న్యూస్, హైదరాబాద్ :** కోర్ అర్బన్ రీజియన్‌లో ప్రభుత్వ స్కూల్స్‌లో మౌలిక సదు-పాయాల కల్పనపైన దృష్టి సారించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూళ్లల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఉండాలని సూచించారు. గురువారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌పైన సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కేశవరావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణా రెడ్డి , విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా , కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ

మిగతా 2 లో

## ప్రభుత్వ పథకాల అమలు బాధ్యత మీదే

**శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులతో సీఎంరేవంత్**

02



# పేదల ఇళ్లు కూల్చిన దుర్మార్గులు

## తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం

- ముగ్గురు మంత్రుల పన్నాగం ఇది
- అసెంబ్లీలో మా పక్షాన పోరాడుతాం
- కోర్టుల్లో పైసా ఖర్చు లేకుండా నిలబడతాం
- వెలుగుమట్ల బాధితులను పరామర్శించిన కేటీఆర్



3

## కర్లరాజేష్ కేసులో పోలీసులను భర్తరఫ్ చేయాలి



కోదాడ కర్లరాజేష్ కుటుంబా నికి మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శ రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తాం రూ. 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చెక్కున అందజేత డి.ఎస్.పి, సిఐ, ఎస్ఐ లను విధుల నుండి తొలగించాలి

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

- మొత్తం 45మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు
- పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం

2



## అభివృద్ధిని చూసి ఓర్వలేక విషం చిమ్ముతున్న బీఆర్ఎస్

- కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం కమిషన్ల కోసమే నిర్మాణం
- సీబీఐ విచారణ కోరినా పట్టించుకోని బీజేపీ
- మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి పొంగులేటి



3



## రాష్ట్రంలో అభివృద్ధిపై వందరోజుల కార్యక్రమాలు

- మంత్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా కార్యాచరణ
- ప్రతీ శాఖ వందరోజుల కార్యాచరణపై ప్రణాళిక
- మార్చి 1న జిల్లా కలెక్టర్లతో సిఎం రేవంత్ సమావేశం
- అధికారుల సమావేశంలో సిఎస్ రామకృష్ణారావు

వివరాలు 2లో

# తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

### మొత్తం 45మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు

### పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం

**హైదరాబాద్,ఫిబ్రవరి26 :** తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. మొత్తం 45 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా అవసరాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఒకేసారి 45 మంది ఐఏఎస్ అధికారులకు బదిలీలు, పోస్టింగ్‌లు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీల్లో కలెక్టర్ల స్థాయిలో పెద్దఎత్తున మార్పులు చోటుచేసుకున్నాయి. పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం జరిగింది. మహబూబాబాద్, మెదక్, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించారు. టీఎస్‌జీపీడీసీఎల్‌కు కొత్త సీఎండీ నియామకం జరిగింది. సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) ముఖ్యకార్యదర్శిగా రాహుల్ బొజ్జా నియమితులయ్యారు. బీసీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శిగానూ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సంజయ్‌కుమార్, విపత్తు నిర్వహణ, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా దాన కిషోర్‌ను నియమించారు. ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ విభాగం కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్, దేవాదాయశాఖ కమిషనర్‌గా ఎం.హనుమంతరావు, ప్రజావాణి రాష్ట్ర నోడల్ అధికారిగా డి.దివ్యను ప్రభుత్వం నియమించింది. వీరితో పాటు పలు జిల్లా కలెక్టర్లనూ ప్రభుత్వం బదిలీ చేసింది. యాదాద్రి భువనగిరి కలెక్టర్‌గా అనురాగ్ జయంతిని నియమించింది.పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా సంజయ్ కుమార్‌ను నియమించారు. విపత్తు నిర్వహణ, రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా దాన కిషోర్‌కు బాధ్యతలు అప్పగించారు. ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా శ్రీధర్‌ను నియమించారు. ఎండోమెంట్స్ కమిషనర్‌గా హనుమంతరావుకు కొత్త బాధ్యతలు అప్పగించారు. ఫైనాన్స్ శాఖ సెక్రటరీగా గౌరవ్ ఉప్పల్‌ను నియమించారు. ఐటీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఎన్.శ్రీధర్‌కు బాధ్యతలు అప్పగించారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా చిత్రా మిశ్రాను నియమించారు. విజయేంద్ర – మహబూబ్‌నగర్ కలెక్టర్ పదవి నుంచి సోషల్ వెల్ఫేర్ శాఖ కార్యదర్శిగా నియామకం అయ్యారు. అద్వైత్ కుమార్ సింగ్ – మహబూబాబాద్ నుంచి ఢిల్లీ తెలంగాణ భవన్ సమన్వయ శాఖకు బదిలీ అయ్యారు. సిక్తా పట్నాయక్ – నారాయణపేట్ నుంచి ఆర్థిక శాఖకు ప్రత్యేక కార్యదర్శిగా బదిలీ అయ్యారు. సందీప్ కుమార్ ఝా – జనగాం కలెక్టర్‌గా నియామకం అయ్యారు. ముష్రఫ్ అలీ ఫారూఖీ – టీఎస్‌జీపీడీసీఎల్ సీఎండీగా నియామకం అయ్యారు. జితేష్ వి.పాటిల్ – టీఎస్‌జీపీడీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు. స్నేహ శబరీష్ – మహబూబాబాద్ కలెక్టర్‌గా నియామకం అయ్యారు. గరిమా అగర్వాల్– రాజన్న సిరిసిల్ల కలెక్టర్‌గా నియామకం జరిగింది. ప్రతిమ సింగ్ – మెదక్ కలెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. అనికేత్ – భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్‌గా ,చాహత్ బజ్పాయి – హనుమకొండ కలెక్టర్‌గా,ఖుష్బూ గుప్తా – మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా , పమేలా సత్పతి – లేబర్ కమిషనర్‌గా, అనురాగ్ జయంతి – యాదాద్రి కలెక్టర్‌గా ,ప్రదీప్ జైన్ – నారాయణపేట్ కలెక్టర్‌గా నియామకం జరిగింది.

# కలెక్టర్ బదిలీలో పండగ చేసుకున్న జనం

### మానుకోటలో బాణాసంచా కాల్చి... స్వీట్లు పంపిణీ

**మహబూబాబాద్,ఫిబ్రవరి26 :** జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌ను ప్రభుత్వం బదిలీ చేయడంతో మానుకోట జిల్లాలో పండగ వాతావరణం నెలకొంది. గత కొంతకాలంగా కలెక్టర్ పనితీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్న గిరిజన ప్రజా సంఘాలు, ఈ బదిలీ వార్త తెలియగానే రోడ్లపైకి వచ్చి సంబరాలు చేసుకున్నాయి. బాణసంచా కాల్చి, ఒకరికొకరు స్వీట్లు పంచుకుంటూ తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. గత రెండు సంవత్సరాలుగా కలెక్టర్‌గా పనిచేసిన అద్వైత్ కుమార్, జిల్లా అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని గిరిజన నాయకులు ఆరోపించారు. ఒక గిరిజన జిల్లాగా ఉన్న మహబూబాబాద్‌ను ఆయన తన నిర్ణయాలతో పదేళ్ల పాటు వెనక్కి నెట్టేశారని వారు విమర్శించారు. రైతుల భూ సమస్యలు, పట్టాదారు పాసుపుస్తకాల జాప్యం వంటి కీలక అంశాలను ఆయన గాలికి వదిలేశారని మండిపడ్డారు. జిల్లా కలెక్టర్‌కు వచ్చే ప్రత్యేక నిధులను పేద వర్గాల ప్రజల సంక్షేమం కోసం లేదా అభివృద్ధి పనుల కోసం వినియోగించలేదని బాధితులు పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేయాల్సిన నిధులను తిరిగి ప్రభుత్వానికి పంపించేశారని, ఇది జిల్లా ప్రజలకు చేసిన ద్రోహమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా , వైద్య రంగాల్లో నెలకొన్న కనీస సమస్యలను కూడా ఆయన పరిష్కరించలేకపోయారని ధ్వజమెత్తారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం మంత్రులు ఇచ్చిన ఆదేశాలను కూడా కలెక్టర్ లెక్కచేయలేదని, దీనివల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గిరిజన సంఘాలు ఆరోపించాయి. ఈ నేపథ్యంలో ఆయనను బదిలీ చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల గిరిజన జిల్లా ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా సమస్యలను అర్థం చేసుకునే కొత్త కలెక్టర్ రావాలని వారు కోరుకుంటున్నారు.

# గిరిజన కళపై ఐదు రోజుల శిక్షణ

**హైదరాబాద్,ఫిబ్రవరి26 :** గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సబ్యసాచి ఘోష్ సూచనల మేరకు గిరిజన సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా వినూత్నంగా 20 మంది క్రాఫ్ట్ టీచర్స్ మరియు 10 మంది గిరిజన ఆర్టిజన్స్ మొత్తం 30 మందికి గిరిజన సంప్రదాయక కళల పైన ఫ్యాబ్రిక్ బ్లాక్ ప్రింటింగ్ అనే అంశంపై ఐదు రోజుల రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. హైదరాబాదులో 26 వ తేదీ నుండి 2 మార్చ్ వరకు నిర్వహిస్తున్నారు.శిక్షణలో పాల్గొన్న అభ్యర్థులు ఐటిడిఏ ఉట్నూర్, ఎటునాగారం, భద్రాచలం, ప్లెయిన్ ఏరియా నుండి సంబంధిత ఐటిడిఏ అధికారుల ద్వారా నామినేట్ చేయబడి రావడం జరిగింది. వీరందరికీ భోజనం, వసతి, రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నారు. అదేవిధంగా పదిమంది గిరిజన ఆర్టిజన్స్ కు ప్రతిరోజు వెయ్యి రూపాయల చొప్పున ఆనరోరియం కూడా ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో టిఆర్ఐ సంచాలకులు డాక్టర్ వి సముజ్వల , టి ఆర్ ఐ సంగ్రహాలయ సంరక్షకులు డాక్టర్ డి సత్యనారాయణ , శిక్షణనిస్తున్న డైరెక్టర్ డా. సునీతా ప్రసాద్ బృందం, ట్రైనింగ్ కోఆర్డినేటర్ శ్రీమతి అజ్మీరా శైలజ , టిఆర్ఐ సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాద్ షాపింగ్‌మాల్‌లో అగ్నిప్రమాదం

**హైదరాబాద్,ఫిబ్రవరి26 :** జూబ్లీహిల్స్‌లోని మంగళగౌరి షాపింగ్ మాల్‌లో గురువారం ఉదయం భారీ అగ్నిప్రమాదం జరిగింది. సకాలంలో ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పింది. ఈ విషయంపై హైదరాబాద్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ రాందాస్ మాట్లాడారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందనే విషయంపై ఇంకా నిర్ధారణకు రాలేదని చెప్పుకొచ్చారు. బిల్డింగ్ లోపల రెన్యువేషన్ పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. ప్రమాద సమయంలో షాపులో సిబ్బంది ఎవరూ లేరని స్పష్టం చేశారు. రెన్యువేషన్ పనులు జరుగుతుండటంతో మెటీరియల్స్ వేరే ప్రాంతానికి తరలించారని తెలిపారు. ఈ ఘటన షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందా..?, లేక వెల్డింగ్ పనుల జరిగిందా.. అనే విషయం దర్యాప్తులో తేలాల్సి ఉందని అన్నారు. ఈ ఘటన సమయంలో ఐదుగురు మాత్రమే షాపులో ఉన్నారని.. అంతా సురక్షితంగా బయటపడ్డారని పేర్కొన్నారు. షాపులో మెటీరియల్ లేకపోవడంతో ప్రమాద తీవ్రత తక్కువగా ఉందని చెప్పారు. అగ్ని ప్రమాదంపై దర్యాప్తు జరుగుతోందని అన్నారు. వేసవి సమీపించింది కాబట్టి అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. షాపుల్లో ÷ర్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని రాందాస్ ఆదేశించారు.

# వంద నియోజకవర్గాల్లో పబ్లిక్ స్కూళ్లు

మొదటి పేజీ తరువాయి

ప్రొఫెసర్ కుమార్, అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని మార్గనిర్దేశం చేశారు. బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌లో తప్పనిసరిగా పాలు అందజేయాలని నిర్దేశిరచారు. ఇందుకోసం విజయా డైరీ నుంచి పాలు సేకరించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత కోసం ఏఐ టెక్నాలజీని వినియోగించాలని దిశానిర్దేశర చేశారు. కోర్ అర్బన్ రీజియన్ మినహా మిగిలిన నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కొక మండలంలో ఆరుట్ల స్కూల్ తరహాలో ట్రాన్స్‌పోర్ట్‌తో సహ అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ట్రాన్స్‌పోర్ట్ కోసం ఎలక్ట్రికల్ బస్సుల ఏర్పాటు పైన అధ్యాయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రైవేట్ స్కూల్స్‌లో నిబంధనలకు మించి ఫీజులు వసూలు చేస్తే అనుమతి రద్దుతో పాటు రికవరీ చేసేలా నిబంధన విధించాలని హుకుం జారీ చేశారు. ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణకు సంబంధించి రికమండేషన్స్‌ని ప్రజాభిప్రాయం కోసం




వెబ్‌సైట్‌లో ఉంచాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

### సీఎం రేవంత్‌లో హిమాచల్ మంత్రి భేటీ

హిమాచల్ ప్రదేశ్ మంత్రి విక్రమాదిత్య సింగ్ హైదరాబాద్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసారు. మంత్రిని సిఎం సాదరంగా స్వాగతించి సన్మానించారు.

# ప్రభుత్వ పథకాల అమలు బాధ్యత మీదే

### శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులతో సీఎం రేవంత్

**హైదరాబాద్,ఫిబ్రవరి26 :** తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ, ఆధిపత్యాన్ని సహించబోరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసి గ్రూప్ 1 పరీక్షలను నిర్వహించి.. నియామక పత్రాలు అందించామన్నారు. గ్రూప్ 1, 2 ఉద్యోగుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలను అమ్ముకున్నామని కోర్టుల్లో లీగల్ లిటిగేషన్ పెట్టారని, రాష్ట్ర ప్రభుత్వం ఒక్క తప్పు కూడా చేయలేదని అన్నారు. బాగా చదువుకున్న వాళ్లను టీజీపీఎస్సీలో నియమించాం. అన్ని జాగ్రత్తలతో పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించాం. మీరంతా శిక్షణ పూర్తి చేసుకొని ఉద్యోగాల్లో చేరుతున్నారు. ప్రభుత్వం మిమ్మల్నే రాష్ట్ర ప్రతినిధులుగా భావిస్తోంది. మీ ద్వారానే ప్రభుత్వ పథకాలు అమలవుతాయి. మేం ఎన్ని పాలసీలు చేసినా.. దాని అమల్లో మీరే చాలా ముఖ్యం.



బాధ్యతాయుతమైన పదవుల్లో చేరుతున్నారు. ఉద్యోగవిరమణ రోజు వరకు ఇదే స్ఫూర్తితో పని చేయాలి‘ అని దిశానిర్దేశర చేశారు. ప్రభుత్వ ఉన్నతాధికా రులతో పాటు శిక్షణ పూర్తి చేసుకున్న 271 మంది గ్రూప్-1, 171 మంది గ్రూప్-2 అధికారులు, 51 మంది మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అభివృద్ధిపై వందరోజుల కార్యక్రమాలు

### మంత్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా కార్యాచరణ

### ప్రతీ శాఖ వందరోజుల కార్యాచరణపై ప్రణాళిక

### మార్చి 1న జిల్లా కలెక్టర్లతో సిఎం రేవంత్ సమావేశం

### అధికారుల సమావేశంలో సిఎస్ రామకృష్ణారావు ఆదేశం

**హైదరాబాద్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై 100 రోజుల కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణా రావు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తోపాటు రాష్ట్ర మంత్రులు ప్రజా ప్రతినిధులు పాల్గొనే ఈ వంద రోజుల కార్యక్రమంలో అన్ని శాఖల వారీగా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని సి.ఎస్ నిర్వహించారు. స్పెషల్ సి.ఎస్ లు జయేష్ రంజన్, వికాస్ రాజ్ ,సి.వీ ఆనంద్ , సంజయ్ కుమార్ ,




మహేష్ దత్ ఎక్కా, సబ్యసాచి ఘోష్, నవీన్ మిట్టల్, దాన కిషోర్, అహ్మద్ నదీమ్, తదితరులు హాజరైన ఈ సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ, ఈ వంద రోజుల కార్యక్రమంపై ఈ నెల 28వ తేదీన నిర్వహించే కార్యదర్శుల సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా మార్చ్ 1వ తేదీ ఆదివారం నాడు జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మార్చి 2వ తేదీ నుండి జూన్ 9 వ తేదీ వరకు వివిధ అభివృద్ధి పనులపై ప్రతీ శాఖ తమ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని, జిల్లా కలెక్టర్ల సమావేశంలో చర్చనీయాంశాలు వెంటనే రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర మంత్రులు ప్రారంభిస్తారని ఇందుకు గాను ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ప్రభుత్వ భవనాలను సిద్ధం చేయాలనీ అన్నారు. ప్రధానంగా గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, హెల్త్, ఎడ్యుకేషన్, పంచాయితీ రాజ్, వ్యవసాయం, రెవెన్యూ, పర్యాటక, పరిశ్రమలు, మహిళా శిశు సంక్షేమం, గృహనిర్మాణం, రెవెన్యూ, విద్యుత్, కార్మిక తదితర అన్ని శాఖలు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సి.ఎస్ పేర్కొన్నారు. ముఖ్యంగా, పారిశుధ్యం గ్రామీణాభివృద్ధి ఆరోగ్య తదితర కార్యక్రమాలపై నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లకు అవగాహన చైతన్య కార్యక్రమాల మాదిరిగా కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. సచివాలయం తోపాటు హెచ్.ఓ.డి లలో ఈ-ఆఫీస్ ను అమలు చేయాలని ఆదేశించారు.

# జూబ్లీహిల్స్ వెంకన్నకు పుష్పయాగం

### రెండు టన్నుల పూలతో విశేష అలంకరణ

**హైదరాబాద్,ఫిబ్రవరి26 :** హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పుష్పయాగ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో దివ్యమైన పుష్పసుగంధాలతో, భక్తి పారవశ్య వాతావరణంలో పుష్పయాగ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఆలయంలో ఫిబ్రవరి 17 నుండి 25వ తేదీ వరకు జరిగిన వార్షిక బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిసిన సంగతి తెలిసిందే. నిత్యకైంకర్యాలు, బ్రహ్మోత్సవాల సందర్భంగా అర్చకులు, పరిచారకులు, అధికారులు, భక్తులవల్ల తెలియకుండానే ఏవైనా లోపాలు సంభవించి ఉంటే, వాటి నివృత్తి కోసం పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో ఉదయం 5.00 గంటల నుండి 6.30 గంటల వరకు యాగశాలలో వేదపండితులు వైదిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉదయం 9.00 నుండి 11.00 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనం వంటి దివ్య ద్రవ్యాలతో అభిషేకం చేసి స్వామివారిని శోభాయమానంగా అలంకరించారు. మధ్యాహ్నం 3.00 నుండి 5.00 గంటల వరకు పుష్పయాగం కన్నులపండువగా జరిగింది. 12 రకాల పుష్పాలు, 6 రకాల పవిత్ర ఆకులతో స్వామివారికి పుష్పసమర్పణలు నిర్వహించారు అర్చకులు. చామంతి, రోజా, గన్నేరు, సంపంగి, మ్లలె, కనకాంబరం, తామర, కలువ, మాను సంపంగి తదితర పుష్పాలతో పాటు తులసి, దవనం, మరువం, బిల్వం, పన్నీరాకు వంటి ఆకులను వినియోగించారు. ఈ మహోత్సవం కోసం సుమారు 2 టన్నుల పుష్పాలను దాతలు విరాళంగా సమర్పించినట్లు తెలిపారు ఆలయ అధికారులు. బెంగళూరు నుండి ప్రత్యేకంగా పుష్పాలు తెప్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీటీడీ ఎల్.ఏ.సీ చైర్మన్ ఏ.వి.రెడ్డి, ఏఈవో రమేశ్, ఆలయ అర్చకులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నిరంజన్ కుమార్, శ్రీహరి తదితర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.






# అభివృద్ధిని చూసి ఓర్వలేక విషం చిమ్ముతున్న బీఆర్ఎస్

## కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం కమిషన్ల కోసమే నిర్మాణం

## సీబీఐ విచారణ కోరినా పట్టించుకోని బీజేపీ

## మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి పొంగులేటి

హైదరాబాద్,ఫిబ్రవరి26(ఆర్ఎన్ఎ): తెలంగాణ ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేక విషం చిమ్ముతున్నారని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ప్రజాదరణను చూసి బీఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని ఆయన విమర్శించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రాజెక్టుల అవినీతిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోనే ఎనిమిదో అద్భుతంగా చెప్పుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం కమిషన్ల కోసమే కట్టారని పొంగులేటి ఆరోపించారు. 38 వేల కోట్లతో పూర్తి కావాల్సిన తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి, తమ రాచరికాన్ని చాటుకోవడం కోసం లక్షల కోట్లతో కాళేశ్వరం నిర్మించారు. తీరా చూస్తే ఎన్నికల ముందు ఆ ప్రాజెక్టు పేకమేడలా కూలిపోయిందని ఎద్దేవా చేశారు. గత నాలుగేళ్లలో 162 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేస్తే, అందులో 50 టీఎంసీలు తిరిగి సముద్రం పాలయ్యాయని ఆయన గణాంకాలతో వివరించారు.కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ కోరినప్పటికీ, బీఆర్ఎస్ , బీజేపీల మధ్య ఉన్న అంతర్గత 'ఫెవికల్' బంధం వల్లే విచారణ ముందుకు సాగడం లేదని మంత్రి ఆరోపించారు. కేంద్ర సంస్థల నివేదికల ఆధారంగానే తాము జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేశామని, కానీ దీనిపై అసెంబ్లీలో చర్చ జరిగే సమయంలో ప్రతిపక్ష సభ్యులు పారిపోయారని దుయ్యబట్టారు. సభలో చర్చకు రమ్మంటే కుంటిసాకులు చెప్పే బావబావమరుదులు బయట మాత్రం అచ్చోసిన ఆంబోతుల్లా రంకెలు వేస్తున్నారని పొంగులేటి ఘాటుగా విమర్శించారు. నిత్యం పెయిడ్ ఆర్టిస్టులతో సోషల్ మీడియాలో విషం చిమ్ముతూ, శవాల మీద చిల్లర ఏరుకునే రకంగా ప్రతిపక్షం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజలు వీరి నిజస్వరూపాన్ని చూశారు కాబట్టే అన్ని ఎన్నికల్లో ఓడగొట్టారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీ పడదని మంత్రి స్పష్టం చేశారు. కృష్ణా పరివాహక ప్రాంత నీటిని నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ వాసులకు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ స్వార్థ నిర్ణయాల వల్ల రాష్ట్రం 15 ఏళ్లు వెనక్కి పోయిందని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని మరో 15 ఏళ్లు ముందుకు తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల పనులపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రతిపక్షం దమ్ముంటే అసెంబ్లీకి రావాలని ఆయన సవాల్ విసిరారు.

# వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేస్తాం

## వారిని ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి26 :** ఖమ్మం వెలుగుమట్ల ఘటనపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. పేదలు కాంగ్రెస్ పేటెంట్ అని వ్యాఖ్యానించారు. తమది పేదల ప్రభుత్వమని తెలిపారు. తెలంగాణ హైకోర్టు ఆర్డర్ మేరకు వెలుగుమట్లలో భూదాన్ భూములని కులగొట్టింది వాస్తవమేనని చెప్పుకొచ్చారు. వెలుగుమట్లలో 2023లో బీఆర్ఎస్ కూడా అక్కడ ఇళ్లు కూలగొట్టిందని ప్రస్తావించారు. ఖమ్మంలో నష్టపోయిన నిరుపేదలందరికీ న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మాటిచ్చారు. ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. కేటీఆర్ అండ్ కో చేసే గ్లోబల్ ప్రచారాన్ని ఎవరు నమ్మొద్దని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ప్రతిపక్ష

నాయకుడు కేసీఆర్ అసెంబ్లీకి రమ్మంటే రారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తెలంగాణ హక్కులు వదులుకోమని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని అన్నారు. అయినా వారి యూట్యూబులతో వంకర మాటలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో కమిషన్ వచ్చే పనులు మాత్రమే చేశారని.. అయినా ఆ ప్రాజెక్టులను తాము సరిచేస్తున్నామని చెప్పుకొచ్చారు. వచ్చే నెల 16వ తేదీ నుంచి అసెంబ్లీ ప్రారంభం అవుతోందని.. పారిపోకుండా రండి అన్ని అంశాలపై చర్చిద్దామని సవాల్ విసిరారు. ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా రావాలని ఛాలెంజ్ చేశారు. కేసీఆర్ స్వార్థం వల్ల రాష్ట్రం 15ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆగ్రహించారు.

# చిన్నారి మృతి కారకులను శిక్షించాలి

## లేదంటే హైదరాబాద్‌ను దిగ్బంధిస్తాం: మాజీమంత్రి తలసాని హెచ్చరిక




**నాగర్‌కర్నూల్,ఫిబ్రవరి26 :** కుమ్మెర మల్లన్న జాతరలో రెండు నెలల చిన్నారి మృతికి కారణమైన వారిని శిక్షించాలని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం నాగర్ కర్నూల్ కేంద్రంలో కుమ్మెర బాధితుల పక్షాన చేపట్టిన దీక్ష శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 రోజులలో దోషులపై చర్యలు తీసుకోకుంటే హైదరాబాద్‌ను దిగ్బంధం చేస్తామని , అవసరమైతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అభం శుభం తెలియని చిన్నారి మృతికి కారకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. నిందితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న బడుగు బలహీన వర్గాల ప్రజల పట్ల కొనసాగుతున్న వివక్ష, దాడులు, దౌర్జన్యాలు, ఆలయాల్లో ప్రవేశంపై ఆంక్షలు కొనసాగడం బాధాకరమని అన్నారు.దేవుడిని దర్శించుకునే అర్హత బలహీన వర్గాలకు లేదా ? అని ప్రశ్నించారు. కుమ్మెర దోషులను రక్షించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

# పేదల ఇళ్లు కూల్చిన దుర్మార్గులు

## తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం
## ముగ్గురు మంత్రుల పన్నాగం ఇది
## అసెంబ్లీలో మీ పక్షాన పోరాడుతాం
## కోర్టుల్లో పైసా ఖర్చు లేకుండా నిలబడతాం
## వెలుగుమట్ల బాధితులను పరామర్శించిన కేటీఆర్



**ఖమ్మం :** తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం రాజ్యమేలుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో తొలగించిన ఆక్రమణలను కేటీఆర్ పరిశీలించారు. బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. వచ్చే నెల16వ తేదీ నుంచి అసెంబ్లీ ప్రారంభ మవుతుందని ఖమ్మం ప్రజల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావిస్తామని అన్నారు. మీ అందరికీ న్యాయం జరిగేవరకూ మీ పక్షాన ప్రభుత్వంపై పోరాడతామని చెప్పుకొచ్చారు. తాము అధికారంలోకి రాగానే మీ అందరికీ ఇదే స్థలంలో ఇళ్లస్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టిస్తామని కేటీఆర్ భరోసా కల్పించారు. అందరూ ధైర్యంగా ఉండాలని అంటూ బాధితులకు కేటీఆర్ మాటిచ్చారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం వరకు ఎక్కడ చూసినా కూల్చివేతలేనని ఆరోపించారు. ఖమ్మంలో కూల్చివేసిన కాలనీ చూశానని.. ముగ్గురు మంత్రులకు 60 ఎకరాల మీద కన్నుబడిందని ఆక్షేపించారు. ముగ్గురు మంత్రులు కలిసికట్టుగా ఈ దుర్మార్గం చేశారని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎవరికీ తాము అన్యాయం చేయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. అందరూ ధైర్యంగా ఉండాలని.. మీ అందరికీ అదే ప్రాంతంలో అక్కడే ఇళ్ల స్థలాలు ఇల్లు ఇస్తామని మాటిచ్చారు. ఇక్కడి వారందరికీ అండగా నిలబడాలని తాను వచ్చానని చెప్పుకొచ్చారు. ఇళ్ల కూల్చివేతపై కోర్టుకి కూడా వెళ్దామని.. మీకెవరికీ ఒక రూపాయి ఖర్చు లేకుండా మీ తరఫున తమ లీగల్ టీం పోరాడుతుందని మాజీమంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. పేదలు ఎంతో కష్టపడి కట్టుకున్నఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్లతో కూల్చివేస్తున్న సంగతి తెలిసిందే. రేవంత్ సర్కార్ కనికరం లేకుండా ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదల ఇళ్లను నేలమట్టం చేస్తోంది. ఈ క్రమంలో వారికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులను కలిశారు. ఇళ్లు కోల్పోయిన వెలుగు మట్ల బాధితులను కేటీఆర్, పార్టీ నేతలతో కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మిమ్మల్ని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుస్తరు. మీకు అది చేస్తం.. ఇది చేస్తం.. అది చేస్తమని.. మీ 900 కుటుంబాల్లో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తాడు. మీరు ఐక్యంగా ఉంటేనే విజయం సాధిస్తరు.. లేదంటే వీళ్లు ఏం చేస్తరు. ఏ 100 మందితో వేలి ముద్రలు తీసుకొని మీకు అన్నేన్నో ఇస్తరు.. కేసీఆర్ 2000 డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించారు. వాటిలో కొన్ని మిగులున్నయట. ఆ ఇండ్లలో కొంతమందికిస్తమని చెప్పి వారిని లాక్కెళతారని కేటీఆర్ హెచ్చరించారు. ఓపీడీఆర్ వాళ్లు గతంలో ఎప్పుడో చేసిన పని. పాపం వాళ్లేం తప్పు చేయలేదు.. మీకు పట్టాలిప్పించారు. వాళ్లు తప్పు చేసిందేమి లేదు.. ఇప్పుడు వాళ్లను పట్టుకుని ప్రభుత్వం నానా మాటలు అంటోంది. ల్యాండ్ మాఫియానట.. ఎవడమ్మా ల్యాండ్ మాఫియా.. ఎవడైతే ఇవాళ మీ చుట్టూ వందల ఎకరాలు కొన్నాడో.. ఎవడైతే పేదవాడి ఇల్లు కట్టుకున్నడో వాడు మాఫియానా..? మీకు జరిగిన కష్టం.. మీ ఏడుపులు రాష్ట్రం మొత్తం చూసింది. మీ పిల్లలు, మీరు పడుతున్న అవస్థలు చూసే కేసీఆర్ సార్ మమ్మల్ని పంపించారు. దయచేసి ధైర్యంగా ఉండండి.. మీకు అన్ని రకాలుగా అండగా అజయ్ అన్న, మా ఎంపీ గాయత్రి రవిచంద్ర ఉంటారన్నారు. ఏ తప్పు జరుగకపోతే ఆర్డీవోను ఎందుకు వెంటనే బదిలీ చేశారు. సమాధానం చెప్పాలే ప్రభుత్వం. మంత్రులు తప్పు చేయకపోతే.. నిజంగా ధైర్యముంటే వాళ్లెందుకు రావడం లేదు.. ఇక్కడికి.. వాళ్లొచ్చి మాట్లాడాలి కదా.. అందుకే మీరు ధైర్యంగా ఉండండి. మీ వెంబడి కేసీఆర్ అన్న ఉన్నడు.. కేటీఆర్ అన్న ఉన్నడు. మేమంతా ఉన్నం. ఎట్టి పరిస్థితుల్లో మీకు న్యాయం జరిగేదాకా మేము అండగా ఉంటామని హామీనిచ్చారు. మీకు అన్ని కాగితాలున్నాయి.. కోర్టుకు పోదాం.. కోర్టుకు కూడా మీరు రూపాయి ఖర్చు పెట్టుకునే పని లేదు. పార్టీ తరపున మేం కొట్లాడుతాం.. మీకు మేం అండగా ఉంటాం. మళ్లీ వస్తాం మిమ్మల్ని కాపాడుకుంటాం. న్యాయపరంగా పట్టాలిప్పించే ప్రయత్నం చేస్తాం. దయచేసి ఐకమత్యాన్ని కోల్పోకండి.. సంఘటితంగా, ఒక్కటిగా ఉండండిని సూచించారు.

# కర్లరాజేష్ కేసులో పోలీసులను భర్తరఫ్ చేయాలి

## కోదాడ కర్లరాజేష్ కుటుంబా నికి మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శ



**కోదాడ :** కోదాడ పట్ట ణంలో ఇటీవల లాకప్ డెత్ కి గు రైన దళిత యువకుడు "కర్ల రా జే శ్" కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ వ ర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గురువారం రాజేష్ ని వాస గృహానికి రాజేష్ కుటుంబా న్ని పరామర్శించారు. ఈ సంద ర్భంగా రాజేష్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడు తూ రాజేష్ మృతికి కారుకులైన డిఎస్ పి, సీఐ, ఎస్ఐలను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చే శారు. రాజేష్ కుటుంబానికి న్యా యం జరిగేంత వరకు పోరాటం చే స్తామని న్యాయం జరగని పక్షంలో జాతీయస్థాయిలో ఉద్యమానికి శ్రీ కారం చుట్టడానికి సిద్ధంగా బిఆర్ ఎస్ శ్రేణులు ఉండాలని పిలుపుని చ్చారు. రాజేష్ తల్లి లలిమ్మకు కే టీఆర్ ఐదులక్షల రూపాయలు చె క్కును అందజేశారు.అలాగే లాకప్ డెత్ లో మరణించిన మరియమ్మ కేసులో జరిగిన న్యాయం రాజేష్ కుటుంబానికి జరగాలని లేనిపక్షం లో పోరాటం చేస్తామని హెచ్చ రించారు. రాజేష్ మృతికి కారుకులైన డిఎస్పి శ్రీధర్ రెడ్డి ఇక్కడనుండి బదిలీ చే సిన ఉత్తమ్ ప్రాతినిధ్యం వాయిస్తు న్న శాఖలో పెట్టుకోవడం విడ్డూరం గా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు రాజేష్ మృతి కి కారకులైన పోలీస్ యంత్రాంగంపై వెంటనే చర్యలు తీ సుకోవాలి డిమాండ్ చేశారు. ఆ యన వెంట మాజీ మంత్రి జగదీ శ్వర్ రెడ్డి , ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కోదాడ మాజీ శాసనసభ్యులు బొ ల్లం మల్లయ్య యాదవ్ టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగ య్య యాదవ్ తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కోదాడ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా రాజేష్ ఇంటి బయట టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున కేటీఆర్ సీఎం, సీఎం అంటూ నినాదాలతో ప్రదేశమంతా మారుమోగింది.

# వ్యవసాయాధికారి సస్పెన్షన్

**పెద్దపల్లి,ఫిబ్రవరి26 :** పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కే.అలివేణిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. ఫిబ్రవరి 24వ తేదీన ఏసీబీ అధికారులు జరిపిన ఆకస్మిక తనిఖీల నేపథ్యంలోనే ఆమెను సస్పెండ్ చేసినట్లుగా చర్చ జరుగుతోంది. కొన్నేళ్లుగా వ్యవసాయ శాఖ అధికారుల మధ్య ఆధిపత్య పోరు కారణంగా సమన్వయం లోపించింది. ఈ క్రమంలోనే వ్యవసాయ అధికారులకు సంబంధించి ఒకదాని తర్వాత మరో సంఘటనలు బయటకొస్తున్నాయని పెద్దపల్లిలో చర్చ నడుస్తోంది. గత వారం రోజులుగా అధికారుల మధ్య జరుగుతున్న వివిధ రకాల పర్యావసానాలే మండల వ్యవసాయ శాఖ కార్యాలయంపై ఏసీబీ తనిఖీలకు దారి తీసిందని.. అందులో వెలుగు చూసిన విషయాల ఆధారంగానే క్రమశిక్షణ చర్యలు కొనసాగుతున్నాయని సమాచారం. ఏసీబీ విచారణ పూర్తయ్యే వరకు ఆమె సస్పెన్షన్ అమలులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని ఆదేశించారు.

# కుమ్మెర ఘటనపై ఎన్‌హెచ్ఆర్‌సి

## నాలుగు వారాల్లో నివేదిక అందించాలని ఆదేశం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి26 : నాగర్‌కర్నూల్‌లో జరిగిన కుల వివక్ష దాడి , పోలీసుల నిర్లక్ష్యంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ సీరియస్ అయ్యింది. ఘటనపై నాలుగు వారాల్లోగా నివేదిక ఇవ్వాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించింది. న్యాయవాది వినోద్ హిందుస్థానీ దాఖలు చేసిన ఫిర్యాదుపై స్పందిం చిన కమిషన్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీకి నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనపై తీసుకున్న చర్యల నివేదికను నాలుగు వారాల్లోగా సమర్పించాలని ఆదేశించింది. ఈనెల 18న కుమ్మెర మల్లన్న స్వామి జాతర సందర్భంగా చిలుకేశ్వరం చంద్రకళ కుటుంబాన్ని ఆలయంలోకి ప్రవేశాన్ని నిరాకరించడంతో పాటు రెండు నెలల పసికందును ఉద్దేశపూర్వకంగా తొక్కడంతో ఆ శిశువు మరణించింది. నిందితులపై చర్యలు తీసుకోవాల్సిన చర్యలపై పోలీసులు నిర్లక్ష్యం వహించడాన్ని తప్పుపడుతూ న్యాయవాది కమిషన్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితులు నాగర్‌కర్నూల్ పోలీసు స్టేషన్‌కు వెళ్లినప్పుడు, నిందితులకు ఉన్న రాజకీయ పలుకుబడి కారణంగా ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడానికి అధికారులు నిరాకరించారని ఆరోపించారు. పోలీసులు రాజ్యాంగ రక్షణలు, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను సైతం ఉల్లంఘించారని కమిషన్ గుర్తించిందన్నారు. నిందితులను అరెస్టు చేయడం, విధి నిర్వహణలో విఫలమైన పోలీసు అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, బాధితులకు రక్షణతో పాటు పరిహారం అందించాలని కమిషన్ పేర్కొందని వివరించారు.. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు న్యాయం జరిగే ప్రక్రియలో రాజకీయ పలుకుబడి అడ్డంకి కాకూడదని నిర్ధారించడానికి కమిషన్ జోక్యం ఒక కీలక ముందడుగు అన్ని వినోద్ హిందుస్థానీ పేర్కొన్నారు

# ఇంటర్ పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్

## పట్టుబడ్డ నలుగురు విద్యార్థులు

**హైదరాబాద్,ఫిబ్రవరి26 :** రాష్ట్రంలో బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్షల రెండో రోజు గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం సెకండ్ లాంగ్వేజ్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఇంటర్‌మీడియట్ బోర్డు సెక్రటరీ తెలిపారు. మొత్తం 4,63,354 మంది విద్యార్థులకు గాను 4,52,980 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని వివరించారు. 10,374 మంది గైర్హాజరయ్యారని వెల్లడించారు. వరంగల్‌లో 3, రంగారెడ్డి జిల్లాలో ఒకరు మాల్ ప్రాక్టీసు కు పాల్పడుతూ అధికారులకు పట్టుబడ్డారని పేర్కొన్నారు. వనపర్తి, వికారాబాద్, భద్రాద్రి, ఆదిలాబాద్, మంచిర్యాల, వరంగల్, సిద్దిపేట, మెదక్, కరీంనగర్, ములుగు, పెద్దపల్లి పరీక్షా కేంద్రాల పర్యవేక్షణకు పరిశీలకులను నియమించినట్లు తెలిపారు.

# పల్టీలు కొట్టు రిజర్వాయర్‌లోకి దూసుకెళ్లిన కారు

**జనగామ,ఫిబ్రవరి26 :** జనగామ జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. స్టేషన్ ఘన్ పూర్ లో స్విఫ్ట్ కారు పల్టీలు కొట్టి రిజర్వాయర్ లోకి దూసుకెళ్లింది . గురువారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. జనగామ జిల్లా చిల్పూరు మండలం దేశాయి తాండా దగ్గర ఘోర ప్రమాదం జరిగింది. స్టేషన్ ఘన్ పూర్ నుంచి దేశాయి తండాకు స్విఫ్ట్ కారు వెళ్తుండగా పల్టీలు కొట్టి రిజర్వాయర్ లోకి దూసుకెళ్లింది . ఈ ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలవ్వగా.. డ్రైవర్ గల్లంతైనట్లు తెలుస్తోంది. గాయాలతో బయటపడ్డ దారావత్ చరణ్ ను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. డ్రైవింగ్ చేస్తున్న భూక్యా పవన్ ఆచూకీ దొరకలేదని తెలిపారు పోలీసులు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు గల్లంతైన భూక్యా పవన్ కోసం గాలింపు చేపట్టారు.

# ఇజ్రాయెల్-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

## యూపీఐ పేమెంట్స్ విషయంలో ఇరు దేశాల మధ్య ఎవోయూ

**ఏఐ, వ్యవసాయం తదితర రంగాల్లో ఒప్పందాలు**

**ఇజ్రాయిల్ పర్యటనలో ప్రధాని మోడీ ప్రకటన**

**త్వరలోనే ఇండియా వస్తానన్న నెతన్యాహు**

**న్యూఢిల్లీ :** ఇజ్రాయెల్-భారత్ మధ్య త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరనుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. అలాగే ఇజ్రాయెల్‌లో కూడా త్వరలో యూపీఐ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ మేరకు యూపీఐ పేమెంట్స్ విషయంలో ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. యూపీఐ పేమెంట్స్‌తో పాటు ఏఐ, వ్యవసాయం తదితర రంగాల్లో ఒప్పందాలు కుదిరాయి. రెండు దేశాల మధ్య త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం జరగనున్నట్టు ఇరు దేశాల ప్రధానులు సంయుక్త ప్రకటనలో వెల్లడించారు. మొత్తం 27 రంగాల్లో పరస్పర సహకారానికి ఇరు దేశాలు అంగీకరించాయి. మరోవైపు గాజాపై ప్రధాని మోదీ మరోసారి భారత్ వైఖరిని స్పష్టం చేశారు. మానవత్వం ఎప్పుడూ సంఘ-ర్షణకు బలికాకూడదని అన్నారు. ప్రస్తుతం శాంతి ప్రణాళిక ద్వారా ఓ ముందడుగు పడిందని, ఈ ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతుగా నిలుస్తుందని మోదీ హామీ ఇచ్చారు. ఞాగా, త్వరలోనే భారత పర్యటనకు రావాల్సిందిగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహును ఆహ్వానించారు. అంతకు ముందు ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రధాని మోదీ చేసిన ప్రసంగాన్ని నెతన్యాహు ప్రశంసించారు. ఆయన ప్రసంగం ప్రతి ఒక్కరినీ కదిలించిందని అన్నారు. భారత్‌కు రుణపడి ఉన్నామని అన్నారు. మోదీ తమకు స్నేహితుడు కంటే ఎక్కువని అభివర్ణించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటన రెండు దేశాల మధ్య సరికొత్త మైత్రికి నాంది పలికింది. విమానాశ్రయం నుంచి ఇజ్రాయెల్ పార్లమెంట్ వరకు మోడీకి లభించిన ఘన స్వాగతం ఈ




పర్యటన ప్రాధాన్యతను చాటిచెప్పింది. పర్యటనలో భాగంగా నిర్వహించిన సంయుక్త విలేకరుల సమావేశంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తన వ్యక్తిగత విషయాన్ని ఒకటి పంచుకొని అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు మాట్లాడుతూ.. తన భార్యతో తన మొదటి డేట్ ఒక భారతీయ రెస్టారెంట్‌లో జరిగిందని, ఆ భోజనం అద్భుతంగా ఉండటం వల్లే వారి బంధం బలపడిందని సరదాగా వ్యాఖ్యానించారు. దీనికి తాను, తన పిల్లలు కూడా భారత్‌కు రుణపడి ఉంటామని ఆయన అనగానే ప్రధాని మోడీ నవ్వు ఆపుకోలేక పోయారు. భారతదేశంలోని అపారమైన ప్రతిభను, ఇజ్రాయెల్‌లోని సాంకేతిక పరిజ్ఞానాన్ని కలపడం ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చని ఇద్దరు నేతలు ఆకాంక్షించారు. ప్రధానంగా కచ్చితమైన వ్యవసాయం, సాఫ్ట్‌వేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నారు. ఆవిష్కరణలు, సాంకేతికత, అభివృద్ధికి సంబంధించి రెండు దేశాల మధ్య 16 కీలక అవగాహన ఒప్పందాలు జరిగాయి. రెండు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలోపేతం చేసేందుకు త్వరలోనే భారత్‌లో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నేతలు నిర్ణయించారు. ‘మా వ్యక్తిగత స్నేహం, ప్రభుత్వాల మధ్య సహకారం, ప్రజల మధ్య అనుబంధం నానాటికీ బలపడుతోంది‘ అని నెతన్యాహు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. దీనిని కొనసాగించేందుకు సాధ్యమైనంత త్వరగా భారతదేశంలో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పర్యటన కేవలం దౌత్యపరమైన ఒప్పందాలకు మాత్రమే పరిమితం కాకుండా, ఇద్దరు దేశాధినేతల మధ్య ఉన్న బలమైన వ్యక్తిగత స్నేహాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది.

# ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

**వసలదారుల పట్ల అనుసరిస్తున్న విధానంపై కోర్టు ఆగ్రహం**

**న్యూయార్క్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఆ దేశ న్యాయస్థానాల్లో వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ప్రపంచ దేశాలపై సుంకాల విషయాల ఇప్పటికే కోర్టు నుంచి వ్యతిరేక తీర్పు రాగా.. తాజాగా వలసదారుల విషయంలోనూ అదే అనుభవం ఎదురైంది. అక్రమ వలసదారులను వారికి సంబంధం లేని ఇతర దేశాలకు తరలించడాన్ని అక్కడి ఫెడరల్ కోర్టు తప్పుబట్టింది అక్రమ వలసదారుల విషయంలో ట్రంప్ కార్యవర్గం తీసుకున్న నిర్ణయాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ మసాచుసెట్స్‌లోని యూఎస్ డిస్టిక్ట్ జడ్జి తీర్పునిచ్చారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ వలసదారులను టా÷-గ్గ÷ట్ చేసిన సంగతి తెలిసిందే. అక్రమ వలసదారులను అమెరికా నుంచి గ్వాటమాల, దక్షిణ సూడాన్, కోస్టారికా వంటి ఇతర దేశాలకు తరలించారు. దీంతో ఈ తరలింపు ముప్పును ఎదుర్కొంటున్న వలసదారులు కోర్టులో దావా వేశారు. దావాపై తాజాగా న్యాయస్థానంలో విచారణ జరిగింది. సరైన భద్రతా చర్యలు తీసుకోకుండా, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, తగిన సమయం ఇవ్వకుండా వారికి సంబంధం లేని వేరే దేశాలకు తరలించడం చట్ట విరుద్ధమని కోర్టు తీర్పునిచ్చింది (÷బిౖటౖసజీ ఇనీబీసబి తిపపతిణసజీబితినీని ఇజీబౖ). ట్రంప్ కార్యవర్గం నిర్ణయాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు ట్రంప్ యంత్రాంగానికి 15 రోజుల సమయం ఇచ్చింది.

# ది కేరళ స్టోరీ విడుదలకు బ్రేక్

**సెన్సార్ బోర్డును తప్పపట్టిన హైకోర్టు**



**తిరువనంతపురం :** సరిగ్గా విడుదలకు ఒక్కరోజు ముందు 'ది కేరళ స్టోరీ2' మూవీకి న్యాయపరంగా ఎదురుదెబ్బ తగిలింది. సినిమా ప్రచార చిత్రంలో కేరళను తప్పుగా చూపించారని, మతపరమైన ఉద్రిక్తతలకు దారితీసే అంశాలు ఉన్నాయని సామాజిక మాధ్యమాల వేదికగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సినిమా విడుదలపై స్టే విధించాలని, సెన్సార్ సర్టిఫికేషన్ రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై గురువారం రాష్ట్ర హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) తీరును హైకోర్టు తప్పుపట్టింది. సినిమా పునః పరిశీలించాల్సిందిగా జస్టిస్ కురియన్ థామస్ సీబీఎఫ్‌సీకి సూచించారు. అప్పటివరకూ సినిమా విడుదలపై స్టే విధిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. 2023లో వివాదాల నడుమ విడుదలైన 'ది కేరళ స్టోరీ'కి సీక్వెల్‌గా ఈ సినిమా రూపొందింది. దీనికి కామాఖ్యా నారాయణ్ సింగ్ దర్శకత్వం వహించగా విపుల్ అమృత్‌లాల్ షా నిర్మించారు. ఉల్కా గుప్తా, అదితి భాటియా, ఐశ్వర్య ఓజా నటించారు. ప్రేమ మాయలో పడి కొందరు అమ్మాయిలు.. కన్నవాళ్లను ఎదురించి తమ ప్రియుడితోనే జీవితం అనుకుని దూరమవుతుంటారు. కానీ రోజులు గడుస్తున్నకొద్దీ ఆ ప్రేమే ఓ పెద్ద మోసమని తెలుసుకున్నాక దిక్కుతోచని పరిస్థితుల మధ్య ఎవరికీ చెప్పుకోలేని హింసని భరిస్తుంటారు. అలాంటి నిజజీవిత కథాంశంతో 'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్' రూపొందింది. ఫిబ్రవరి 27న ఈ మూవీని విడుదల చేస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కేరళ హైకోర్టు ఉత్తర్వులతో ప్రస్తుతం వాయిదా పడింది.

# ప్రధాని నరేంద్రమోడీ అరుదైన రికార్డు

**ఇన్‌స్టాలో వంద మిలియన్లు దాటిన ఫాలోవర్లు**

**న్యూఢిల్లీ :** భారత ప్రధాని నరేంద్ర మోదీ మరో అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. ప్రపంచంలో 100 మిలియన్ ఇన్‌స్టా ఫాలోవర్లు కలిగిన తొలి రాజకీయ నేతగా సరికొత్త రికార్డును నెలకొల్పారు. 2014లో ప్రధాని మోదీ తొలిసారిగా ఇన్‌స్టాగ్రామ్‌లో చేరారు. యువతరానికి కనెక్ట్ కావడంతో ఆయన ఫాలోవర్ల సంఖ్య నాటి నుంచీ పెరుగుతూనే ఉంది. ఫాలోవర్ల సంఖ్యాపరంగా ప్రధాని మోదీ తరువాతి స్థానంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిలిచారు. ఆయనను ఇన్‌స్టాలో ఫాలో అయ్యే వారి సంఖ్య 43.2 మిలియన్‌లు. ఆ తరువాతి స్థానాల్లో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబొవో సుబియాంతో (15 మిలియన్ ఫాలోవర్లు), బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డి సిల్వా (14.4 మిలియన్ ఫాలోవర్లు), తుర్కియే అధ్యక్షుడు ఎర్డొగాన్ (11.6 మిలియన్ ఫాలోవర్లు), అ÷-జ్గ÷ంటీనా ప్రెసిడెంట్ జేవియర్ (6.4 మిలియన్ ఫాలోవర్లు) ఉన్నారు. ట్రంప్‌తో పాటు ఆ తరువాత నాలుగు స్థానాల్లో ఉన్న నేతల ఫాలోవర్లు సంఖ్యను కూలిపి చూసినా ప్రధాని మోదీ కంటే తక్కువగానే ఉండటం గమనార్హం. ఇక భారతీయ నేతల్లో కూడా ఫాలోవర్ల సంఖ్యాపరంగా ప్రధాని నెం.1గానే ఉన్నారు. ప్రధాని తరువాతి స్థానంలో ఉన్న యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు 16.1 మిలియన్ ఇన్‌స్టా ఫాలోవర్లు ఉండగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఉన్న ఫాలోవర్ల సంఖ్య 12.6 మిలియన్లు. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండే ప్రధాని ఇన్‌స్టా వేదికగా వివిధ అధికారిక కార్యక్రమాలు, అంతర్జాతీయ పర్యటనలు, రాజకీయ కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు వివరాలను పంచుకుంటూ ఉంటారు. తన మనసులోని భావాలను కూడా ఫాలోవర్లతో షేర్ చేసుకుంటుంటారు.

# అప్పుడు అన్న...ఇప్పుడు చెల్లి

**స్కూల్‌లో గుండెపోటుతో బాలిక మృతి**

**జయపుర :** తొమ్మిదేళ్ల బాలిక స్కూల్‌లో ఆడుకుంటూ కార్డియాక్ అరెస్ట్‌తో కుప్పకూలి పోయింది. రాజస్థాన్‌లో ఈ విషాదకర ఘటన చోటు చేసుకుంది. కార్డియాక్ అరెస్ట్ కారణంగానే ఆ బాలిక చనిపోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు. మరో విషాదకర విషయం ఏంటంటే.. ఆ బాలిక అన్న కూడా కొన్ని నెలల కిందట కార్డియాక్ అరెస్ట్ కారణంగానే ప్రాణాలు కోల్పోయాడు. రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లాకు చెందిన రాజేంద్ర బపేడియా అనే వ్యక్తి తొమ్మిదేళ్ల కూతురు దివ్య స్థానికంగా ఉన్న ఓ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఐదో తరగతి చదువుతోంది. ఈనెల 23వ తేదీన ఎప్పటిలాగానే దివ్య స్కూల్‌కు వచ్చింది. ఉదయం ప్రేయర్ సమయానికి ముందు తోటి పిల్లలతో కలిసి స్కూల్ గ్రౌండ్‌లో ఆడుకుంది. ఆ సమయంలో ఉన్నట్టుండి దివ్య కుప్పకూలిపోయింది. పాఠశాల సిబ్బంది వెంటనే ఆ బాలికను హాస్పిటల్‌కు తరలించారు. హాస్పిటల్‌కు తీసుకెళ్లే సమయానికే ఆ బాలిక ప్రాణాలు కోల్పోయింది . బాలిక శరీరంపై ఎలాంటి గాయాలూ లేవు. దీంతో ఆ బాలిక కార్డియాక్ అరెస్ట్ కారణంగానే చనిపోయి ఉంటుందని వైద్యులు తెలిపారు. దివ్య అన్న అభిషేక్ కూడా కొన్ని నెలల కిందట ఇంట్లో ఆడుకుంటూ కుప్పకూలిపోయాడు. హాస్పిటల్‌కు తీసుకెళ్లే సరికే ప్రాణాలు కోల్పోయాడు. తాజాగా దివ్య కూడా అదే తరహాలో ప్రాణాలు కోల్పోయింది. నెలల వ్యవధిలోనే రాజేంద్ర కుటుంబం ఇద్దరు పిల్లలనూ కోల్పోవడం విషాదకరం.

# కెసిఆర్ వల్లనే తెలంగాణ అప్పులపాలు: వివేక్

**హైదరాబాద్,ఫిబ్రవరి26 :** కేసీఆర్ నిర్ణయాల వల్లే తెలంగాణ అప్పుల పాలైందని.. కమిషన్ల కోసమే ఆయన ప్రాజెక్టులు కట్టారని మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో బీఆర్ఎస్ లక్ష కోట్ల అవినీతికి పాల్పడిందన్నారు. రూ.లక్షా 75 వేల కోట్లు కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం ఖర్చు చేశారని.. కానీ నాలుగేండ్లకే ఆ ప్రాజెక్ట్ కుప్పకూలిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ వల్ల తెలంగాణ ప్రజలపై మోయలేని భారం పడిందన్నారు. పదేండ్లలో బీఆర్ఎస్ పార్టీ ఆస్తులు, సొంత ఆస్తులు పెంచుకుందని అన్నారు. ప్రపంచంలోనే ధనిక రీజనల్ పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై విచారణ చేసేందుకు కేసు సీబీఐకి అప్పగించామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పై సీబీఐ ఎంక్వైరీ చేయాలని డిమాండ్ చేశారు. కమిషన్ల కోసమే ప్రాణహిత చేవెళ్ల డిజైన్ మార్చారని అన్నారు.

# విహెచ్, జెట్టిలకు రాజ్యసభ ఇవ్వాలి

**ఆ ఇద్దరి సభ్యతంవాలపై ఆలోచన చేయాలని**

**ఖర్గేను కలిసి కోరిన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి26 :** తెలంగాణలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల్లో కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు, జెట్టి కుసుమ కుమార్‌లకి ఇవ్వాలని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గురువారం ఢిల్లీలో కలిశారు. ఖర్గేతో ఆయన పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో ఖాళీ కానున్న రెండు రాజ్యసభ స్థానాలపై సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కూడా ఈ విషయంపై మాట్లాడానని, వి. హనుమంతరావు, జెట్టి కుసుమ కుమార్‌లకి రాజ్యసభ ఇవ్వాలని కోరానని అన్నారు. ఇదే విషయంపై రాహుల్ గాంధీని, మల్లికార్జున్ ఖర్గేని కలవడానికి ఢిల్లీకి వచ్చానని తెలిపారు. రాహుల్ గాంధీ ముందస్తు షెడ్యూల్ కారణంగా ఆయన బిజీగా ఉన్నారని చెప్పుకొచ్చారు. వి. హనుమంతరావు. జెట్టి కుసుమ కుమార్‌లకు రాజ్యసభ అవకాశాలపై ఆలోచన చేయాలని కోరానని తెలిపారు. జెట్టి కుసుమ కుమార్.. యూత్ కాంగ్రెస్ లీడర్‌గా, స్టూడెంట్ లీడర్‌గా.. కమ్మ సామాజిక వర్గం నుంచి ఉన్నారని ప్రస్తావించారు. జెట్టి కుసుమ కుమార్ ఫ్యామిలీ ఫ్రీడమ్ ఫైటెర్స్ అని, వాళ్ల కుటుంబం నుంచి అంతా కాంగ్రెస్‌లోనే ఉన్నారని గుర్తుచేశారు. హనుమంతరావు తెలంగాణలో అనేక మంది ముఖ్యమంత్రులతో పని చేశారని వెల్లడించారు. మూడుసార్లు రాజ్యసభ ఎంపీగా పని చేశారని చెప్పుకొచ్చారు. ఆయనకు రాజీవ్ గాంధీ , సోనియాగాంధీ అవకాశాలు ఇచ్చారని తెలిపారు. వి.హనుమంతరావు చురుకైన వ్యక్తి అని, ఆయనకు మరోసారి రాజ్యసభకు అవకాశం ఇవ్వాలని ఖర్గేను కోరానని అన్నారు. కమిటీలో చర్చిస్తామని ఖర్గే హామీ ఇచ్చారని తెలిపారు. రాహుల్ గాంధీ నిర్ణయం మేరకు ముందుకు వెళ్తామని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# కట్టుదిట్టంగా వాహన తనిఖీలు

**హైదరాబాద్,ఫిబ్రవరి26 :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు నిఘా కట్టుదిట్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 'విజిబుల్ పోలీసింగ్'ను ముమ్మరం చేస్తూ.. గల్లీ గల్లీలో గస్తీ పెంచారు. ఇందులో భాగంగా బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి పర్యవేక్షణలో బాలానగర్, అల్లాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గురువారం ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద కదలికలపై నిశితంగా దృష్టి సారించిన పోలీసులు.. వాహనదారులకు నిబంధనలపై అవగాహన కల్పించారు. బాలానగర్ ఇన్‌స్పెక్టర్ నరసింహ రాజు ఆధ్వర్యంలో గురుమూర్తినగర్ ప్రధాన రహదారి వద్ద తనిఖీలు చేపట్టారు. ప్రయాణికుల లైసెన్సులు, వాహన పత్రాలను పరిశీలించడంతో పాటు పెండింగ్ చలానాలు ఉన్న వాహనాలను గుర్తించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఎదురయ్యే పరిణామాలను వాహనదారులకు వివరించారు. అటు అల్లాపూర్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డి నేతృత్వంలో విష్ణు విస్తారా రోడ్డులో ముమ్మరంగా తనిఖీలు జరిగాయి. అనుమానిత వ్యక్తులను విచారించడంతో పాటు వాహనాల కదలికలపై నిఘా ఉంచారు. ప్రజల భద్రత దృష్ట్యా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు.

# కుమ్మెర ఘటనపై లోతుగా దర్యాప్తు

**బాధ్యులపై కేసు నమోదు: ఎస్పీ**

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 26 :** జిల్లాలోని కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన ఘటన కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ఇరు వర్గాల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. ఈ క్రమంలో కుమ్మెర ఘటనపై ప్రెస్ మీట్ నిర్వహించిన జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. దేవాలయ పూజారి పెద్ద సాయిలు యాదవ్ సాక్ష్యం ప్రకారం... చిలకేశ్వర మౌనిక, చంద్రకళ అలియాస్ చాకలి కర్రెమ్మ, భౌరమ్మ కుమ్మెర మల్లన్న దర్శనం కోసం వచ్చిన టైంలో రద్దీ ఎక్కువగా ఉందని.. ఆ సమయంలో వారు బారికేడ్ దాటటానికి ప్రయత్నించారని.. క్యూ లైన్ లో వెళ్లమని చెప్పినందుకు తన బావ కొడుకు గణెళిశ్ కు ఫోన్ చేసి పిలిచిందని తెలిపారు. భౌరమ్మ బావ కొడుకు చాకలి గణెళిష్ కుమ్మెర గ్రామం వార్తలు అనే వాట్సప్ గ్రూప్ లో శ్రీనివాస్ రెడ్డి గురించి అశ్లీల ఆడియో పోస్ట్ చేయటంతో గణెళిశ్ ను శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించాడని తెలిపారు. ఈ క్రమంలో శ్రీనివాస్ రెడ్డి మరికొంతమంది గణెళిశ్, చంద్రకళను కొట్టారని అన్నారు. దీంతో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో శ్రీనివాస్ రెడ్డి తలకు గాయమైనట్లు తెలిపారు. ఫిబ్రవరి 18న గణెళిష్ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదులో తన భార్య, పాపపై దాడి గురించి ప్రస్తావించలేదని.. ఇరువర్గాల వారు ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చారని తెలిపారు పోలీసులు. ఫిబ్రవరి 20న గణెళిశ్ అతని కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్ కు వచ్చి పిటిషన్ ప్రోగ్రెస్ గురించి అడిగారని.. 21న మౌనిక తన రెండు నెలల శిశివు కదలటం లేదని నాగర్ కర్నూల్ ప్రభుత్వాసు పత్రికి వెళ్లగా... డాక్టర్లు పరీక్షించి బ్రెయిన్ డెడ్ అని అదే రోజు ఉదయం 7.55 గంటలకు ప్రకటించినట్లు తెలిపారు. హాస్పిటల్ రికార్డు ప్రకారం కుటుంబం మెడికో లీగల్ కేసు, పోస్ట్ మార్టంకు ఒప్పుకోలేదని..పాప తండ్రి గణెళిశ్ తల్లి మౌనిక రిజిస్టర్ లో సంతకాలు చేసారని తెలిపారు.పోస్ట్ మార్టం నివేదిక ప్రకారం పాపకు లోపల బయట ఎలాంటి గాయాలు లేవని నిర్ధారణ అయ్యిందని.. తెలిపారు. శ్వాసకోశ సమస్య వల్ల నిలోఫర్ లోని ఎన్.ఐ.సీ.యూలో 30 రోజుల పాటు చికిత్స అందించినట్లు తెలిపారు పోలీసులు. ఫిబ్రవరి 22న మౌనిక తాను ఎస్సి అని మరో కంప్లైట్ ఇచ్చిందని... తనను శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి దేవాలయ ప్రవేశం కోసం వంద రూపాయలు అడిగి కులం పేరుతో దూషించాడని తిట్టడంతోపాటు కొట్టాడని ఆరోపించింది. తనను, తన భర్తను, తన పాపపై దాడి చేసారని, మధు రెడ్డి పాపను తన్నటం వల్ల పాప రెండు మీటర్ల దూరం పడి చనిపోయిందని పిర్యాదు చేసారు. ఎస్సీ, ఎస్టీ పీఓఏ యాక్ట్ కింద కేసు నమోదు చేసి నాగర్ కర్నూల్ డీఎస్పీ విచారణ ప్రారంభించారు.ఈ కేసులో ముగ్గురు నిందితులు శ్రీనివాస్ రెడ్డి, మధు రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి లను 23న అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని తెలిపారు. మిగత ముగ్గురు పరారీలో ఉన్నారని... ప్రత్యేక బృందాలు వారి కోసం గాలిస్తున్నాయని తెలిపారు.

# జింబాబ్వేపై భారత్ భారీ విజయం

## సమిష్టిగా బాదిన బ్యాటర్లు
## అభిషేక్, హార్దిక్ అర్ధ శతకాలు
## బెన్నెట్ పోరాటం వృథా

**చెన్నై:** బ్యాటర్లు రాణించడంతో.. టీ20 వరల్డ్‌కప్ సెమీస్ ఆశలను భారత్ సజీవంగా నిలబెట్టుకొంది. సూపర్–8లో భాగంగా గురువారం గ్రూప్–1లో జరిగిన కీలక మ్యాచ్‌లో టీమిండియా 72 పరుగుల తేడాతో జింబాబ్వేను చిత్తు చేసింది. తొలుత భారత్ 20 ఓవర్లలో 256/4 స్కోరు చేసింది. అభిషేక్ శర్మ (30 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 55), హార్దిక్ పాండ్యా (23 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లతో 50 నాటౌట్) హాఫ్ సెంచరీలు సాధించగా.. తిలక్ వర్మ (16 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 44 నాటౌట్) సత్తాచాటాడు. సికందర్ రజా, ముజరబాని, ఎన్‌గరవ తలో వికెట్ పడగొట్టారు. ఛేదనలో జింబాబ్వే ఓవర్లన్నీ ఆడి 184/6 స్కోరు చేసింది. బ్రియాన్ బెన్నెట్ (97 నాటౌట్) ఒంటరి పోరాటం చేశాడు. అర్ష్‌దీప్ 3 వికెట్లు పడగొట్టాడు. ఈ ఓటమితో నాకౌట్ రేసు నుంచి జింబాబ్వే అవుటైంది. కాగా, సెమీస్ బెర్త్ కోసం ఆదివారం జరిగే బంపర్ మ్యాచ్‌లో వెస్టిండీస్‌తో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. పాండ్యా 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.

### ముందుగానే వదిలేశారు..

భారీ లక్ష్యాన్ని జింబాబ్వే ఏదశలోనూ ఛేదించే విధంగా కనిపించలేదు. బెన్నెట్ భారీ అర్ధ శతకంతో రాణించినా.. విజయం కోసం తెగించలేక పోయాడు. సగం ఓవర్లు ముగిసే సరికి రన్‌రేట్ 20కిపైగా చేరుకోవడంతో.. జింబాబ్వే ఓటమి లాంఛనమేనని అర్థమైంది. ఓపెనర్లు బెన్నెట్, మరుమణి జట్టుకు నిలకడైన ఆరంభాన్నిచ్చారు. వీరిద్దరూ వీలుచిక్కినప్పుడల్లా షాట్లు ఆడుతూ స్కోరుబోర్డును నడిపించడంతో.. జింబాబ్వే 44/0తో పవర్‌ప్లేను ముగించింది. కానీ, ఆ తర్వాతి ఓవర్‌లోనే మరుమణిని అక్షర్ క్యాచవుట్ చేసి.. టీమిండియాకు బ్రేక్ అందించాడు. అయితే, 9వ ఓవర్‌లో అక్షర్ బౌలింగ్‌లో బెన్నెట్ 6,4,6తో ఒక్కసారిగా గేర్ మార్చాడు. కానీ, మేయర్స్ (6)ను వరుణ్ పెవిలియన్ చేర్చాడు. ఈ దశలో బెన్నెట్, కెప్టెన్ సికందర్ (31) మూడో వికెట్‌కు 72 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. కావాల్సిన రన్‌రేట్ భారీగా పెరిగిపోవడంతో.. వీరిద్దరూ ఓటమి అంతరాన్ని తగ్గించడానికే ప్రయత్నించారు. 15వ ఓవర్‌లో దూబే బౌలింగ్‌లో రెండు ఫోర్లు, రెండు సిక్స్‌లతో 26 పరుగులు రాబట్టిన బెన్నెట్ సెంచరీ దిశగా సాగాడు. కానీ, రజా, బర్ల్ (0)తోపాటు మన్యోంగా (11)ను అర్ష్‌దీప్ వెనక్కిపంపాడు. చివరి ఓవర్‌లో మూసేకివ (7)ను దూబే అవుట్ చేసినా.. 6,4 బాదిన బెన్నెట్ వంద మార్క్‌కు మాత్రం చేరుకోలేక పోయాడు.





### కలసి కొట్టారు..

బ్యాటర్లు సమష్టిగా చెలరేగడంతో.. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ భారీ స్కోరు చేసింది. టోర్నీలో తొలిసారి ఓపెనర్లు సంజూ శాంసన్ (24) అభిషేక్ శుభారంభాన్ని అందించారు. కిషన్ స్థానంలో ఇన్నింగ్స్‌ను ఆరంభించిన సంజూ.. మొదటి రెండు ఓవర్లు దాదాపుగా తానే ఎదుర్కోవడంతో శర్మపై ఒత్తిడి తగ్గింది. తొలి ఓవర్‌లోనే 4,6 బాదిన శాంసన్.. ఆ తర్వాత ఓవర్‌లో మరో సిక్స్ కొట్టాడు. 3వ ఓవర్‌లో మపోసా బౌలింగ్‌లో రెండు ఫోర్లు, సిక్స్‌తో టచ్‌లోకి వచ్చిన అభిషేక్.. ఏకంగా 23 పరుగులు రాబట్టాడు. అయితే, భారీ స్కోరు చేస్తాడని భావించిన సంజూ మరోసారి వికెట్ పారేసుకొన్నాడు. ముజరబాని బౌలింగ్‌లో అతడు క్యాచవుట్ కావడంతో.. తొలి వికెట్‌కు 48 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఇక, వన్‌డౌన్‌లో వచ్చిన ఇషాన్ కిషన్ (38) కూడా రెండు ఫోర్లు బాదడంతో.. పవర్‌ప్లేలో భారత్ 80/1 స్కోరు చేసింది. మధ్య ఓవర్లలో కూడా టీమిండియా బ్యాటర్లు ఇదే జోరు చూపడంతో రన్‌రేట్ ఎక్కడా తగ్గలేదు. 11వ ఓవర్‌లో సికందర్ బౌలింగ్‌లో అభిషేక్ సింగిల్‌తో టోర్నీలో తొలి ఫిఫ్టీ నమోదు చేసినా.. 4,6 కొట్టిన కిషన్ క్యాచవుట్ అయ్యాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 72 పరుగులు జోడించారు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్ (33) బౌండ్రీతో ఖాతా తెరిచాడు. ఇవాన్స్ బౌలింగ్‌లో ముజరబాని క్యాచ్ చేజార్చడంతో బతికిపోయిన సూర్య 4,6తో బ్యాట్‌కు పనిచెప్పాడు. కానీ, అభిషేక్‌ను మపోసా అవుట్ చేసి దెబ్బకొట్టాడు. ధాటిగా ఆడే క్రమంలో సూర్య కూడా వెనుదిరిగాడు.

### పాండ్యా, తిలక్ పోటాపోటీ..

డెత్ ఓవర్లలో పాండ్యా, తిలక్ ఎడాపెడా షాట్లతో.. ఐదో వికెట్‌కు 31 బంతుల్లో 84 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొల్పడంతో టీమ్ స్కోరు 250 మార్క్ దాటింది. ఎదుర్కొన్న తొలి బంతినే బౌండ్రీకి తరలించిన తిలక్.. ఆత్మవిశ్వాసంతో కనిపించాడు. 17వ ఓవర్‌లో ఇవాన్స్ బౌలింగ్‌లో పాండ్యా ఫోర్ కొట్టగా.. తిలక్ సిక్స్ బాదాడు. వీరిద్దరూ పోటీపడి ఆడడంతో ఆ తర్వాతి రెండో ఓవర్లలో 40 పరుగులు లభించాయి. కాగా, ఆఖరి ఓవర్‌లో పాండ్యా రెండు వరుస సిక్స్‌లతో అర్ధ శతకం పూర్తి చేసుకోవడంతోపాటు గ్రాండ్ ఫినిషింగ్ ఇచ్చాడు.

### మారిన వ్యూహం

తీవ్ర విమర్శల నేపథ్యంలో భారత బ్యాటింగ్ ఆర్డర్‌లో భారీ మార్పులు చోటు చేసుకొన్నాయి. ఓపెనర్‌గా శాంసన్‌కు చోటివ్వగా.. అక్షర్ పటేల్ టీమ్‌లోకి వచ్చాడు. రింకూ సింగ్, సుందర్‌పై వేటుపడగా.. ఇషాన్ వన్‌డౌన్‌లో, తిలక్ వర్మ మిడిలార్డర్‌లో బరిలోకి దిగారు. లెఫ్ట్–రైట్ కాంబినేషన్ ఉండేలా జాగ్రత్తలు తీసుకొన్నారు.

# సెమీస్‌కు సఫారీలు

## మార్‌క్రమ్ హాఫ్ సెంచరీ.. బెంబేలెత్తించిన బౌలర్లు



అహ్మదాబాద్: టీ20 ప్రపంచ కప్‌లో దక్షిణాఫ్రికా జోరు కొనసాగుతోంది. టోర్నమెంట్‌లో అజేయ రికార్డును కొనసాగిస్తూ ఆరో విజయం అందుకుంది. తొలుత పేసర్లు, ఆపై బ్యాటర్లు అద్భుతంగా రాణించిన వేళ..మెగా టోర్నీలో మరో అజేయ జట్టు వెస్టిండీస్‌కు ఏకంగా తొమ్మిది వికెట్లతో షాకిచ్చింది. ఇంకో రెండు పాయింట్లు ఖాతాలో వేసుకొని సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది.. గురువారం జరిగిన మ్యాచ్‌లో తొలుత కరీబియన్లు 20 ఓవర్లలో 176/8 స్కోరుకే పరిమితమయ్యారు. రొమారియో షెప్పర్డ్ (37 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 52 నాటౌట్), జాసన్ హోల్డర్ (31 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 49) తప్ప అంతా విఫలమయ్యారు. ఎన్‌గిడి మూడు, రబాడ, బాష్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. ఛేదనలో టాపార్డర్ శివాలెత్తడంతో సఫారీలు 16.1 ఓవర్లలో 177/1 స్కోరు చేసి సునాయాసంగా గెలుపొందారు. కెప్టెన్ మార్‌క్రమ్ (46 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 82 నాటౌట్), డికాక్ (24 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 47), ర్యాన్ రికెల్టన్ (28 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 45 నాటౌట్) దుమ్ము రేపారు. మార్‌క్రమ్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.

### టాపార్డర్ ఫటాఫట్

ఛేదనలో దక్షిణాఫ్రికా టాపార్డర్ బ్యాటర్లు ధనాధన్ షాట్లతో చెలరేగారు. మార్‌క్రమ్, డికాక్ తొలి బంతి నుంచే విరుచుకు పడడంతో పవర్ ప్లేలో సఫారీలు 69/0తో తిరుగులేని స్థితిలో నిలిచారు. ప్రత్యర్థి పేసర్లు, స్పిన్నర్లను లక్ష్యంగా చేసుకొని ఆడిన మార్‌క్రమ్, డికాక్ మొదటి వికెట్‌కు 48 బంతుల్లోనే 95 పరుగులు జోడించారు. ఈ దశలో డికాక్ నిష్క్రమించినా..వన్‌డౌన్ బ్యాటర్ రికెల్టన్ కూడా దూకుడు ప్రదర్శించడంతో విండీస్ బౌలర్లకు దిక్కుతోచలేదు. ఇక..సూపర్ ఫామ్‌లో ఉన్న మార్‌క్రమ్ టోర్నీలో మూడో హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. మార్‌క్రమ్, రికెల్టన్ రెండో వికెట్‌కు 50 బంతుల్లో అభేద్యంగా 82 పరుగులు జత చేసి జట్టును విజయ తీరాలకు చేర్చారు.

### విండీస్ విలవిల

భారీ హిట్టర్లతో నిండిన వెస్టిండీస్ జట్టు దక్షిణాఫ్రికా పేసర్ల ధాటికి కుదేలైంది. దాంతో 11వ ఓవర్‌కు 83/7 స్కోరుతో కనీసం వంద పరుగులైనా చేయగలుగుతుందా..అనిపించింది. అయితే షెప్పర్డ్, హోల్డర్ అసమానంగా పోరాడి ఎనిమిదో వికెట్‌కు 89 పరుగులు (57 బంతులు) జోడించడంతో వెస్టిండీస్ పోటీ ఇచ్చే స్కోరు అందుకుంది. షెప్పర్డ్, హోల్డర్ భాగస్వామ్యం టీ20లలో ఎనిమిదో వికెట్‌కు రికార్డు కావడం విశేషం.

# ఘనంగా అర్జున్ -సానియా ప్రీ వెడ్డింగ్ ఈవెంట్

## వచ్చే నెల 05న జరుగనున్న వివాహం



క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్ కుమారుడు అర్జున్ తెందుల్కర్ వివాహం వచ్చే నెల 05న జరగనుంది. అర్జున్ తన స్నేహితురాలు సానియా చందోక్?ను పెళ్లాడనున్నాడు. ఈ క్రమంలో సచిన్ ఇంట పెళ్లి పనులు షురూ అయ్యాయి. ఇప్పటికే ప్రధాని నరేంద్రమోదీ సహా పలువురు సెలబ్రిటీలు, రాజకీయ ప్రముఖులకు ఆహ్వాన పత్రిక అందించారు. తాజాగా రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ, నీతా అంబానీ జామ్?నగర్?లో అర్జున్ -సానియా ప్రీ వెడ్డింగ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్?లో సచిన్ ఎమోషనల్ స్పీచ్ ఇచ్చారు. ఈ ఈవెంట్?లో సచిన్ మాట్లాడాడు. తమ కుమారుడి ప్రీ వెడ్డింగ్ ఈవెంట్?ను నిర్వహించినందుకు ముకేశ్ అంబానీ కుటుంబానికి థాంక్స్ చెప్పాడు. 'మమ్మల్ని ఇక్కడికి ఆహ్వానించినందుకు మీకు థాంక్స్. అర్జున్– సానియా జంటను ఆశీర్వదించేందుకు ఇది సరైన వేదిక. ఎప్పుడైతే మన కుమారుడు, ఎవరైనా అమ్మాయిని ఇంటికి తీసుకొచ్చి పరిచయం చేశాడంటే, అప్పుడే కొడుకు పెద్ద వాడయ్యాడని తెలుస్తుంది. వాళ్లు (అర్జున్– సానియా) ఒకరినొకరు ఇష్టపడుతున్నారు. నిన్ను ప్రేమించే వ్యక్తిని పెళ్లి చేసుకుంటున్నావు. అర్జున్? నిన్ను చూస్తూ గర్విస్తున్నా' అని సచిన్ కుమారుడి పట్ల ఎమోషనల్?గా మాట్లాడాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.'రెండేళ్ల కిందట అనంత్–రాధిక పెళ్లి జరిగిన ఈ జామ్?నగర్?లోనే మళ్లీ అర్జున్– సానియా వివాహ వేడుక కోసం మనం కలుసుకున్నాం. సచిన్– అంజలీ ఎల్లప్పుడూ మా కుటుంబ సభ్యులే. ఈరోజు మీకు ఆతిథ్యం ఇస్తున్నందుకు మాకు సంతోషంగా ఉంది. మా స్కూల్?లో చదువుతున్నప్పటి నుంచి అర్జున్?ను నేను చూస్తున్నా. ఇప్పుడు నీ జీవితంలో ముఖ్యమైన, అందమైన జర్నీని ప్రారంభిస్తున్నావు. సానియా నీ చుట్టూ పాజిటివిటీ ఉంది. మీ ఇద్దరు ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాం' అని నీతా అంబానీ అన్నారు. కాగా, సచిన్ తెందుల్కర్?కు అంబానీ కుటుంబంతో మంచి సంబంధాలు ఉన్నాయి. ముకేశ్?తో సచిన్?కు వ్యక్తిగతంగానూ అనుబంధం ఉంది. ముఖ్యంగా ఐపీఎల్?లో సచిన్ ముంబయి ఇండియన్స్?కు ఆడుతున్నప్పటి నుంచి ఇంకా దగ్గరయ్యారు. తెందుల్కర్ క్రికెట్ నుంచి (2013) రిటైరైన తర్వాత కూడా ఐపీఎల్?లో ముంబయి ఫ్రాంచైజీతోనే కొనసాగుతున్నారు. దశాబ్ద కాలంగా సచినే ముంబయికి మెంటార్?గా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా అర్జున్ తెందుల్కర్ కూడా ముంబయి జట్టుతోనే ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. గతసీజన్?దాకా ముంబయితోనే ఉన్నాడు. అయితే 2026 సీజన్?కుగాను అతడిని లఖ్?నవూ సూపర్ జెయింట్స్ ట్రేడింగ్?లో తీసుకుంది. పెంపుడు జంతువులకు గ్రూమింగ్, వెల్?నెస్ బ్రాండ్ అయిన మిస్టర్ పాప్స్ పెట్ స్పా ఢ స్టోర్ ాూౄా వ్యవస్థాపకురాలు సానియా చందోక్. ఆమె 2020లో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి పట్టా అందుకున్నారు. ఆ తర్వాత వెటర్నరీ టెక్నిషియన్‌గా అర్హత సాధించారు. ఆమె గ్రావిస్ గ్రూప్ చైర్మన్ రవి ఘాయ్ మనవరాలు. ఆమె తల్లిదండ్రులు సన్నీ – గౌరిక కూడా ఈ సంస్థతో సంబంధం కలిగి ఉన్నారు.

## 19 ఏళ్ల టీ20 వరల్డ్ కప్ చరిత్రలో శ్రీలంక చెత్త రికార్డు

టీ20 వరల్డ్ కప్ 2026 సూపర్ 8 దశలో భాగంగా బుధవారం కొలంబోలోని ఆర్.ప్రేమదాస స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో శ్రీలంక జట్టుకు తీరని అవమానం ఎదురైంది. న్యూజిలాండ్‌తో జరిగిన ఈ కీలక పోరులో లంక ఘోర పరాజయాన్ని మూటగట్టుకోవడమే కాకుండా, టీ20 ప్రపంచకప్ 19 ఏళ్ల చరిత్రలోనే ఎన్నడూ లేని ఒక అత్యంత చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. పరుగుల వేటలో తడబడిన శ్రీలంక ఆటగాళ్లు పవర్‌ప్లేలో చేతులెత్తేయడం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది.మొదట టాస్ గెలిచిన శ్రీలంక బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ ఇన్నింగ్స్ ఆరంభంలో చాలా నిలకడగా సాగింది. ఒకానొక దశలో 75 పరుగుల వద్ద కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయిన కివీస్, భారీ స్కోరు సాధించేలా కనిపించింది. అయితే శ్రీలంక బౌలర్లు పుంజుకోవడంతో సీన్ రివర్స్ అయింది. కేవలం 9 పరుగుల వ్యవధిలోనే 4 కీలక వికెట్లు కోల్పోయిన న్యూజిలాండ్, 84 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. కనీసం 120 పరుగులు చేస్తుందా అని అనుకుంటున్న తరుణంలో కెప్టెన్ మిచెల్ సాంట్నర్, కోల్ మెక్కాన్చీలు అద్భుతం చేశారు. వీరిద్దరూ ఏడో వికెట్‌కు ఏకంగా 47 బంతుల్లో 84 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పి, జట్టు స్కోరును 20 ఓవర్లలో 168/7కి చేర్చారు. 169 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంకకు ఆరంభంలోనే చుక్కలు కనిపించాయి. కివీస్ బౌలర్ల ధాటికి లంక బ్యాటర్లు క్రీజులో నిలవడానికి నానా తంటాలు పడ్డారు. ఈ క్రమంలోనే టీ20 వరల్డ్ కప్ చరిత్రలోనే శ్రీలంక తన అత్యల్ప పవర్‌ప్లే స్కోరును నమోదు చేసింది. మొదటి 6 ఓవర్లలో కేవలం 20 పరుగులు మాత్రమే చేసి 2 వికెట్లు కోల్పోయింది. ఇంతకుముందెన్నడూ లంక ఇంత ఘోరంగా పవర్‌ప్లేలో ఆడలేదు. లక్ష్యం పెద్దదైనప్పుడు ధాటిగా ఆడాల్సింది పోయి, అతి జాగ్రత్తగా ఆడి వికెట్లు పారేసుకోవడం ఆ జట్టు కొంపముంచింది. చివరికి శ్రీలంక జట్టు 20 ఓవర్లలో 107/8 పరుగులకే పరిమితమై 61 పరుగుల తేడాతో చిత్తుగా ఓడిపోయింది. జట్టులో కామిందు మెండిస్ (31 పరుగులు) మినహా ఎవరూ 30 పరుగుల మార్కును దాటలేకపోయారు. న్యూజిలాండ్ స్పిన్నర్ రచిన్ రవీంద్ర 4 వికెట్లతో లంక పతనాన్ని శాసించాడు. ఈ ఓటమితో శ్రీలంక సెమీఫైనల్ రేసు నుండి అధికారికంగా నిష్క్రమించగా, కివీస్ తన సెమీస్ అవకాశాలను మరింత మెరుగుపరుచుకుంది. తన చివరి మ్యాచ్‌లో కూడా గెలిస్తే న్యూజిలాండ్ నేరుగా సెమీస్‌కు చేరుకుంటుంది.

మానేరు జనత
తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
శుక్రవారం 27 ఫిబ్రవరి 2026


# విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండాలి

## ఘనంగా సెయింట్ ఆంథోనీలో కొరల్ జూబ్లీ వేడుకలు



తిమ్మాపూర్, జనతా న్యూస్ విద్యార్థులు స్కూల్ స్థాయిలో కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్ అన్నారు.

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని సెయింట్ ఆంథోనీ హైస్కూల్ 35 వ వార్షికోత్సవ కొరల్ జూబ్లీ వేడుకలు గురువారం రాత్రి ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథి సిఐ సదన్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎప్పటికప్పుడు వారికి సూచనలు, సలహాలు అందించాలని అన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యా బోధనతో పాటు క్రమశిక్షణ పైన దృష్టి పెట్టాలన్నారు విద్యార్థుల ఆటపాటలు ఉర్రూతలూగించాయి. చిన్నారులు వేసిన స్టెప్పులు ఆహుతులను అలరించాయి. విద్యా, క్రీడలు, ఇతర రంగాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికేట్ లను ముఖ్య అతిథులు అందించారు. కార్యక్రమంలో వాడేస్ ప్రెసిడెంట్ దుగ్గింపూడి విజయ్ పాల్ రెడ్డి, డిప్యూటీ మేనేజర్ జైపాల్, కరస్పాండెంట్ రంజిత్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పొన్నాల సంపత్ పాల్గొని

సందేశాలు అందించి విద్యతోనే ఉన్నత స్థానంలో ఉంటారని సూచించారు. అందుకే క్రమ శిక్షణ తో, ప్రణాళిక ప్రకారం విద్యను అభ్యసించి లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు. ఇక్కడ చదివిన విద్యార్థులు ఇప్పుడు వివిద స్థాయిల్లో, దేశ విదేశాల్లో ఉన్నారని తెలిపారు. అది ఈ పాఠశాలకు గర్వ కారణం అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదిరతులు పాల్గొన్నారు.


## రాజేశ్వరస్వామి దేవాలయంకు రూ.6.47 లక్షల హుండీ ఆదాయం



హుస్నాబాద్,జనత న్యూస్: దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం మహాశివరాత్రి జాతర సందర్భంగా పొట్లపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ మండపంలో హుండీల లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం రూ.6,47,739 ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.లెక్కింపు కార్యక్రమాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ సిద్దిపేట జిల్లా పర్యవేక్షకులు పట్లోళ్ల విజయలక్ష్మి పర్యవేక్షించారు.మహాశివరాత్రి జాతర ఉత్సవ కమిటీ సభ్యులు, సర్పంచ్, వార్డు సభ్యులు, గోమాత సేవా సమితి ప్రతినిధులు, ఆలయ అర్చక సిబ్బంది, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## గండిపల్లి రిజర్వాయర్‌కు రూ.100 కోట్లు కేటాయించాలి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చాడ వెంకటరెడ్డి లేఖ**



హుస్నాబాద్,జనత న్యూస్: హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని గండిపల్లి రిజర్వాయర్ పనులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఒక లేఖ రాశారు. గౌరవెల్లి ప్రాజెక్టుతో పాటు గండిపల్లి రిజర్వాయర్‌ను కూడా పూర్తి చేసేందుకు తగిన నిధులు కేటాయించి, తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.హుస్నాబాద్ మెట్ట ప్రాంత రైతులకు సాగునీరు అందించే లక్ష్యంతో 2007లో అప్పటి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం జలయజ్ఞంలో భాగంగా గౌరవెల్లి, గండిపల్లి రిజర్వాయర్లకు శంకుస్థాపన చేసిందని చాడ గుర్తు చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం, నిధుల కొరత వల్ల ఈ ప్రాజెక్టులు దశాబ్ద కాలంగా అసంపూర్తిగానే మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.గండిపల్లి ప్రాజెక్టు పూర్తయితే అక్కన్నపేట మండలంలోని దాదాపు 14 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని వివరించారు.గండిపల్లి ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ పూర్తయినప్పటికీ, నిధులు విడుదల కాకపోవడంతో కేవలం 40 శాతం పనులు మాత్రమే జరిగాయని లేఖలో పేర్కొన్నారు.మొత్తం 660 ఎకరాలకు గాను ఇప్పటికే 300 ఎకరాల భూమిని సేకరించారు. మిగిలిన భూసేకరణ పూర్తి చేసి పనులు వేగవంతం చేయాలి. గండిపల్లి పూర్తయితేనే శ్రీరాంసాగర్ వరద కాలువ లక్ష్యం నెరవేరుతుందని స్పష్టం చేశారు.గౌరవెల్లి ప్రాజెక్టుపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించడాన్ని స్వాగతించిన ఆయన, అదే సమయంలో గండిపల్లి ప్రస్తావన లేకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు కోసం ప్రత్యేకంగా రూ.100 కోట్లు మంజూరు చేయాలని చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఈ లేఖ ప్రతులను సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కు కూడా పంపినట్లు ఆయన తెలిపారు.

## నేడు బొమ్మనపల్లిలో గడీల హనుమాన్ ఆలయ భూమిపూజ



చిగురుమామిడి,జనత న్యూస్:మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలోని పురాతన గడీల శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ పునఃప్రతిష్ఠాపనకు సంబంధించిన గుడి నిర్మాణ భూమిపూజ కార్యక్రమం శుక్రవారం ఉదయం 10.05 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.గ్రామంలో ప్రసిద్ధిగాంచిన గడీల హనుమాన్‌తో పాటు శివలింగం, విఘ్నేశ్వరుడు, నందీశ్వరుడు, సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాల పునఃప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని శ్రీ ఓరుగంటి హనుమంత రెడ్డి, అరుణ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.గ్రామ పురోహితులు శ్రీరామక మల్లినాథ శాస్త్రి ఆశీస్సులతో భూమిపూజ కార్యక్రమం జరుగుతుంది.అన్ని కులాలు, మతాలకు అతీతంగా గ్రామ ప్రజలు, భక్తులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ధర్మకర్తలు కోరారు.

## మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**ఎస్సై పృథ్వీధర్ గౌడ్**

**విస్డమ్ పాఠశాలలో అవగాహన కార్యక్రమం**



చిగురుమామిడి,జనత న్యూస్: మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని చిగురుమామిడి ఎస్సై పృథ్వీధర్ గౌడ్ హెచ్చరించారు.మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో ఉన్న విస్డమ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.డిఫెన్సివ్ డ్రైవింగ్‌లో భాగంగా రోడ్డు ప్రమాదాల కారణాలు, నివారణ చర్యలపై విద్యార్థులకు వివరించారు. మైనర్‌లకు వాహనాలు ఇవ్వడం చట్టవిరుద్ధమని, అలాంటి ఘటనలు జరిగితే సంబంధిత తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపే 'డ్రంక్ అండ్ డ్రైవ్'పై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.విద్యార్థులు మంచి ప్రవర్తన అలవరుచుకొని, శ్రద్ధగా చదువుకోవడంతో పాటు నిత్యం వ్యాయామం చేయాలని సూచించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మోర సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## హుస్నాబాద్ అభివృద్ధిపై కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ సవాల్



హుస్నాబాద్,జనత న్యూస్: హుస్నాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి దమ్ము ఉంటే హుస్నాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపించాలని సవాల్ విసిరారు.బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ నాయకత్వంలో హుస్నాబాద్ ప్రాంతానికి అత్యధిక నిధులు తీసుకువచ్చి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.ఆయన హయాంలో గౌరవెల్లి ప్రాజెక్టు పనులు 98 శాతం పూర్తయ్యాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నప్పటికీ, గౌరవెల్లి ప్రాజెక్టు పనుల్లో పురోగతి కనిపించలేదని విమర్శించారు.హుస్నాబాద్ పట్టణంలోని ప్రతి వార్డులో డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.50 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయించామని తెలిపారు. అయితే ఆ నిధులను మళ్లించి కేవలం శంకుస్థాపనలకే పరిమితం చేశారని ఆరోపించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వారానికి ఒకసారి హుస్నాబాద్‌కు వచ్చి హడావిడి చేయడం తప్ప అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు మంత్రి మెప్పు కోసం బీఆర్ఎస్ నాయకులపై అనవసర విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తీసుకువచ్చిన నిధుల కంటే ఒక్క రూపాయి ఎక్కువ నిధులు హుస్నాబాద్‌కు తీసుకువచ్చి అభివృద్ధి చేసి చూపిస్తే మాట్లాడాలని కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు.విమర్శలకు బీఆర్ఎస్ భయపడదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు అనవసర విమర్శలు మానుకుని హుస్నాబాద్ అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు.ఈ సమావేశంలో నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య, ఆయిలేని మల్లికార్జున్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎం ఏ అన్వర్, రాష్ట్ర నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు గాదపాక రవీందర్, గడిపె సంపత్, బొల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## సుందరగిరి శివాలయంలో వైభవంగా నవగ్రహ విగ్రహాల ప్రతిష్ట

**విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా రూ. లక్ష విరాళం**



చిగురుమామిడి,జనత న్యూస్: మండలంలోని సుందరగిరి గ్రామ శివాలయంలో నవగ్రహ, సూర్యభగవాన్, నాగేంద్ర స్వామి, జంటనాగులు, పార్వతీదేవి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా సాగాయి.అర్చకులు ధనగూరి మఠం విజయ్‌కుమార్ స్వామి, మణికంఠ స్వామి ఆధ్వర్యంలో గణపతి పూజ, రక్షాబంధనం, పుణ్యావాహనం, మండపారాధన, కలశస్థాపన, యాగశాల ప్రవేశం తదితర కార్యక్రమాలను భక్తుల సమక్షంలో నిర్వహించారు. వేదపండితుల చేత ప్రత్యేక హోమాలు, పూజలు జరిపించారు.శివుడు గ్రహాధిపతి కావడంతో శివాలయంలో నవగ్రహాలను ప్రతిష్ఠించడం ద్వారా గ్రహదోషాలు నివారింపబడతాయని భక్తులు విశ్వసిస్తారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బాకం ఆంజనేయులు ఆధ్వర్యంలో కార్యక్రమాలు సమన్వయం చేశారు.నవగ్రహ విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా గ్రామానికి చెందిన జంగ మధు, నల్లగొని సురేష్ గౌడ్, జంగ భూపాల్ రెడ్డి, గందే రమేష్, పత్తెం వెంకన్నల కుటుంబ సభ్యులు ఉమ్మడిగా రూ. లక్షను ఆలయ కమిటీకి అందజేశారు. నవగ్రహ విగ్రహాలను గంగు కుమార్, జంటనాగుల విగ్రహాన్ని బాకం వీరేశం, పార్వతీదేవి, సూర్యభగవాన్ విగ్రహాలను గైని శ్రీకాంత్ అందజేశారు.దాతలకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్ కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన భక్తులను శాలువాలు కప్పి సత్కరించారు.భక్తులకు బాకం శారద వీరేశం, గంగు మౌనిక కుమార్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాదాన్ని పెద్దఎత్తున ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## సిద్దేశ్వర గుట్టపై వైభవంగా అయ్యప్ప ఆలయ వార్షికోత్సవ వేడుకలు



హుస్నాబాద్,జనత న్యూస్: హుస్నాబాద్ పట్టణంలోని సిద్దేశ్వర గుట్టపై వెలసిన అయ్యప్ప ఆలయ 24వ వార్షికోత్సవ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఉదయం గణపతి పూజ, పుణ్యవచనం, అయ్యప్ప స్వామి పంచామృత అభిషేకం, విశేష పూజలు, అగ్ని ప్రతిష్ట, దేవతా హోమం, శ్రీ ధర్మశాస్త్ర మూలమంత్ర పారాయణం నిర్వహించారు. దివ్య పదినిమిట్టాంబడి మెట్ల పూజ భక్తి శ్రద్ధలతో సాగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఆకుల వెంకట్, మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, సుద్దాల చంద్రయ్య, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఐలేని అనిత, కమిటీ సభ్యులు సురేందర్ రెడ్డి, కొండ్ల సంపత్, శ్రీకాంత్, వడ్డేపల్లి వెంకటరమణ, బై వెంకటేష్, ఐత శ్రీధర్, వెన్ శెట్టి శివ, బుర్ర ప్రవీణ్, కౌన్సిలర్లు కొండ రజిత, వైద్యం కిరణ్, పిల్లి తిరుపతి, మహిళా భక్తులు హేమలత, రాణి తదితరులు పాల్గొన్నారు.

## కోతి రాంపూర్ అంగన్వాడీ కేంద్రాలకు చైర్‌పర్సన్‌ల నియామకం



కరీంనగర్, ఫిబ్రవరి 26: కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని కోతి రాంపూర్ ప్రాంత అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ కోసం నూతన కమిటీని గురువారం ఏర్పాటు చేశారు. ఈ కమిటీ చైర్‌పర్సన్‌లుగా 39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేష్, 9వ డివిజన్ కార్పొరేటర్ పడిశెట్టి వసంతలక్ష్మి భూమయ్యలను ఎన్నుకున్నారు. అంగన్వాడీ కేంద్రాల బలోపేతం, పర్యవేక్షణ మరియు సేవల మెరుగుదలకు స్థానిక కార్పొరేటర్ల ఆధ్వర్యంలో ఈ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కమిటీలో ఏఎన్‌ఎంలు, గర్భిణీ స్త్రీలు, పిల్లల తల్లులు, కిశోర బాలికలు, సైన్స్ టీచర్, వివో ప్రతినిధి సభ్యులుగా ఉండగా, అంగన్వాడీ కార్యకర్త కన్వీనర్‌గా వ్యవహరించనున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆరోగ్య లక్ష్మి భోజన పథకం అమలు, ప్రీ-స్కూల్ పిల్లల అవసరాలకు తగిన సహాయం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సమావేశంలో నిర్ణయించారు. కార్యక్రమంలో కోతి రాంపూర్, పోచమ్మవాడ అంగన్వాడీ కేంద్రాల టీచర్లు కె. స్వరూప, కె. శ్యామల, పి. సరిత తదితరులు పాల్గొన్నారు.

## పీఎం సంసద్ క్రీడా మహోత్సవం: పేర్ల నమోదుకు నేడు చివరి రోజు




కరీంనగర్, ఫిబ్రవరి 26: కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో నిర్వహించనున్న ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవ పోటీల్లో పాల్గొనడానికి పేర్ల నమోదు చేసుకోవడానికి శుక్రవారం సాయంత్రం వరకు మాత్రమే అవకాశం ఉందని ప్రోగ్రాం కోఆర్డినేటర్లు గుజ్జ శ్రీనివాస్, మాడ వెంకటరెడ్డి తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు, జట్లు తమ పేర్లను వెంటనే నమోదు చేసుకోవాలని వారు కోరారు. ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా ప్రతి లోక్‌సభ నియోజకవర్గంలో క్రీడాపోటీలు నిర్వహించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన నేపథ్యంలో, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ క్రీడా మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో వివిధ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మార్చి 1 నుంచి 3 వరకు అసెంబ్లీ స్థాయి పోటీలు, మార్చి 5 నుంచి 7 వరకు పార్లమెంట్ స్థాయి పోటీలు జరుగుతాయని, మార్చి 8న కరీంనగర్‌లో బహుమతి ప్రదానోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. యువతి యువకులు తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ మహోత్సవం మంచి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9866406565, 9866904669 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## ఆసియా పారా గేమ్స్ ఎంపిక కమిటీలో సింగారపు బాబు



కరీంనగర్, ఫిబ్రవరి 26: తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి గ్రామానికి చెందిన అంతర్జాతీయ పారా సిట్టింగ్ వాలీబాల్ కోచ్ సింగారపు బాబు 2026 ఆసియా పారా గేమ్స్ భారత జట్టు ఎంపిక కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. జపాన్‌లోని ఐచి--నగోయాలో జరగనున్న 2026 ఆసియా పారా గేమ్స్‌కు భారత జట్టును ఎంపిక చేసే సాంకేతిక పరిశీలకుడు, ఎంపిక కమిటీ సభ్యుడిగా పారాలింపిక్ కమిటీ ఆఫ్ ఇండియా (గ్రాజ×) ఆయనను అధికారికంగా నియమించింది. ఫిబ్రవరి 26 నుంచి 28 వరకు నిర్వహించనున్న 14వ జాతీయ పారా సిట్టింగ్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ సందర్భంగా ఆసియా పారా గేమ్స్‌కు భారత జట్టు ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నారు. జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ప్రతిభ కనబరిచే క్రీడాకారులను గుర్తించి బలమైన జట్టును ఎంపిక చేయడం కమిటీ బాధ్యతగా ఉంటుంది. మారుమూల గ్రామం నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగి దేశానికి సేవ చేయడం తెలంగాణ క్రీడా రంగానికి గర్వకారణమని పలువురు పేర్కొన్నారు. ఈ బాధ్యత తనపై ఉంచిన పారాలింపిక్ కమిటీ ఆఫ్ ఇండియాకు సింగారపు బాబు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు సిగరెట్లు, పాన్ మసాలా విక్రయాలు: చర్యలు తీసుకోవాలి



కరీంనగర్, ఫిబ్రవరి 26: కరీంనగర్ నగరంలో సిగరెట్లు, పాన్ మసాలా ఉత్పత్తులను ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్న వ్యాపారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. నగరంలోని పలు దుకాణాల్లో ఎమ్మార్పీ ధరలకు మించి విక్రయాలు జరుగుతున్నాయని, తూనికలు--కొలతల శాఖ అధికారులు దీనిపై సరైన చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆరోపించారు. కొందరు వ్యాపారులు తమకు తోచిన విధంగా ధరలు పెంచి అమ్ముతున్నప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ధరల పెరుగుదల పేరుతో వినియోగదారులపై అదనపు భారం మోపుతూ ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని, దీనిపై ప్రశ్నించిన వారిని వ్యాపారులు బెదిరిస్తున్న సంఘటనలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్ణయించిన ధరలకు విరుద్ధంగా విక్రయాలు చేయడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని, సిగరెట్లు, పాన్ మసాలా ఉత్పత్తులను అధిక ధరలకు విక్రయిస్తున్న దుకాణాలపై అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బ్లాక్ మార్కెట్ దందాను అరికట్టాలని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని పైడిపల్లి రాజు హెచ్చరించారు.

# వికసిత్ భారత్ 2026 పోస్టర్‌ను విడుదల చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్



కరీంనగర్, ఫిబ్రవరి 26: వికసిత్ భారత్ కరీంనగర్ జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ 2026 పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) నేపథ్యంలో భారత ప్రజాస్వామ్యానికి వచ్చిన పాఠాలపై రాజ్యాంగబద్ధంగా తమ అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తపరచాలని సూచించారు. "50 ఇయర్స్ ఆఫ్ ఎమర్జెన్సీ: లెసన్స్ ఫర్ ఇండియన్ డెమొక్రసీ" అనే అంశంపై 18 నుంచి 25 సంవత్సరాల వయస్సు గల యువతి యువకులకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీదారులు హిందీ, ఇంగ్లీష్, తెలుగు భాషల్లో ఏదో ఒక భాషలో మూడు నిమిషాల పాటు ప్రసంగించవచ్చని పేర్కొన్నారు. జిల్లా స్థాయి పోటీలు ఫిబ్రవరి 28, 2026న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎస్‌ఆర్‌ఆర్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ తెలిపారు. పోటీలో పాల్గొనదలచిన వారు మై భారత్ పోర్టల్‌లో వికసిత్ భారత్ ఈవెంట్‌లో ముందస్తు నమోదు చేసుకోవాలని సూచించారు. టీజీసీజీటీఏ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ఆలోచనలను నిస్సంకోచంగా వ్యక్తపరచాలని ఆకాంక్షించారు. మేరా యువ భారత్ జిల్లా అధికారి ఎం. వెంకట రాంబాబు మాట్లాడుతూ, జిల్లా స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా కరీంనగర్‌కు పేరు తెచ్చేలా విద్యార్థులు ప్రతిభ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ పి. నితిన్ పాఠక్, టి. రాజయ్య, వికసిత్ భారత్ జిల్లా స్థాయి పోటీల సమన్వయకర్త బి. ఎలిజబెత్ రాణి, ఎన్‌ఎస్‌ఎస్ పీఓలు శ్రీనివాస్ రెడ్డి, సత్యప్రకాశ్, డాక్టర్ కె. అర్జున్, వెంకటేశ్వర్లు, రాజేందర్, రాజేష్ తదితర అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్ష శిబిరం



జమ్మికుంట, ఫిబ్రవరి 26: కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం గురువారం జమ్మికుంటలో నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "అరైవ్ అలైవ్" రహదారి భద్రతా కార్యక్రమంలో భాగంగా వినాయక ఫంక్షన్ హాల్‌లో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. రహదారి భద్రతలో డ్రైవర్ల కంటి చూపు కీలకమని, ప్రమాదాల నివారణ లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. డ్రైవర్లు తమ ఆరోగ్యంతో పాటు కంటి చూపును తరచుగా పరీక్షించుకోవాలని, చూపు సమస్యల వల్ల జరిగే ప్రమాదాలను తగ్గించడమే ఈ శిబిరం ఉద్దేశమని ఆయన అన్నారు. జమ్మికుంట, పరిసర ప్రాంతాల నుంచి ఆటో, క్యాబ్, లారీ, బస్సు తదితర వాహన డ్రైవర్లు సుమారు 500 మంది పాల్గొన్నారు. వారికి కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కళ్లజోళ్లు పంపిణీ చేసినట్లు సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ మాధవి, జమ్మికుంట ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఇన్స్పెక్టర్లు కరుణాకర్, వెంకట్, లక్ష్మీనారాయణ, ఎస్సైలు శేఖర్ రెడ్డి, నాగరాజు, స్వాతి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట బీఎంఎస్ ధర్నా



కరీంనగర్, ఫిబ్రవరి 26: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు పసుల శ్రవణ్ నాయకత్వంలో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల అమలులో నిర్లక్ష్యం, కనీస వేతనాల పెంపు లేకపోవడం, కార్మికుల సామాజిక భద్రతా హక్కుల పరిరక్షణలో లోపాలు వంటి అంశాలపై ఈ నిరసన చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పసుల శ్రవణ్, తొర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ బీడీ కార్మికుల హక్కులు కాపాడాలని, వారి వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. అన్ని రంగాల్లో కార్మిక చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని కోరారు. ఆశా, అంగన్వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు పెంచడంతో పాటు భద్రతా పథకాలను బలోపేతం చేయాలని నాయకులు పేర్కొన్నారు. కార్మికులే దేశ ఆర్థిక వ్యవస్థకు మూలమని, కానీ వారి సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈపీఎస్-95 పెన్షన్‌ను రూ. 7,500లకు పెంచాలని, ఈఎఫ్‌పీవో కనీస వేతన పరిమితిని పెంచాలని, కరీంనగర్‌లో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మికులు, రైస్ మిల్ కార్మికులు, స్ట్రీట్ వెండర్లు, బీఎంఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రేణికుంట శంకర్, నక్క అరుణ్, ఆకుల తిరుపతి, మధుకర్, రాజేశం, సుమతి, స్వప్న, అనసూర్య, లక్ష్మీ, అనిత తదితరులు హాజరయ్యారు.

## రోడ్డు నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలకు చెక్: సీపీ గౌష్ ఆలం



కరీంనగర్, ఫిబ్రవరి 26: రోడ్డు ప్రమాదాల నివారణ కేవలం పోలీసుల చర్యలతోనే సాధ్యం కాదని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను తగ్గించగలమని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం సింగపూర్ కిట్స్ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన 'అరైవ్--అలైవ్' అవగాహనా కార్యక్రమానికి సీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ఏడాది కమిషనరేట్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 200 మంది మృతి చెందడం ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. సీట్‌బెల్ట్ ధరించకపోవడం, హెల్మెట్ వినియోగించకపోవడం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి మానవ తప్పిదాలే ఎక్కువ ప్రమాదాలకు కారణవవుతున్నాయని తెలిపారు. ప్రమాదాల్లో మరణించిన వారిలో 85 శాతం మంది పురుషులే ఉండటం, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులే ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని సీపీ ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ నుంచి హైదరాబాద్, వరంగల్, జగిత్యాల, సిరిసిల్ల, చొప్పదండి వైపు వెళ్లే ప్రధాన రహదారుల్లో ప్రమాదాలకు గురయ్యే బ్లాక్ స్పాట్లను గుర్తించామని, అక్కడ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. హుజురాబాద్ పరిధిలోని లింగాపూర్ క్రాస్ రోడ్ వద్ద ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నందున అక్కడ రోడ్డు భద్రతా సూచిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవాటు చేసుకోవాలని, వాహనం నడుపుతున్నప్పుడు పరిసరాలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులతో రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఇటీవల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పోలీసులకు సహకరించిన ఎన్‌సీసీ క్యాడెట్లకు ప్రశంసాపత్రాలు అందజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి రవాణా శాఖ సమన్వయంతో లెర్నింగ్ లైసెన్సులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వేణు, హుజురాబాద్ ఏసీపీ మాధవి, ఇన్స్పెక్టర్ కరుణాకర్, వెంకట్, లక్ష్మీనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శంకర్, ఎస్సైలు శేఖర్ రెడ్డి, స్వాతి తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్, ఫిబ్రవరి 26: తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు 2026--27 విద్యా సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో 4వ తరగతి ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి (డీవైఎస్ఓ) శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్ జిల్లాలో చదువుతున్న ఆసక్తి గల బాలబాలికలు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకుని ఎంపిక ప్రక్రియలో పాల్గొనాలని సూచించారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఫిబ్రవరి 26 నుంచి మార్చి 4 వరకు https://tgss.telangana.gov.in వెబ్‌సైట్‌లో చేసుకోవచ్చు.

4వ తరగతిలో ప్రవేశం పొందదలచిన విద్యార్థులు 01-09-2017 నుంచి 31-08-2018 మధ్య జన్మించి ఉండాలి.

### మూడు దశల్లో ఎంపిక ప్రక్రియ

తెలంగాణ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల కోసం మూడు దశల్లో ఎంపిక నిర్వహించనున్నారు. మండల స్థాయి ఎంపికలు మార్చి 13 నుంచి 17 వరకు, జిల్లా స్థాయి ఎంపికలు మార్చి 28 నుంచి ఏప్రిల్ 1 వరకు, రాష్ట్ర స్థాయి ఎంపికలు ఏప్రిల్ 27 నుంచి మే 1 వరకు జరుగుతాయి.

### పోటీల వివరాలు

ఎంపికలో భాగంగా 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల పరుగుపందెం, 6ఐ10 మీటర్ల షటిల్ రన్, మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, ఎత్తు, బరువు వంటి మొత్తం తొమ్మిది విభాగాల్లో పరీక్షలు నిర్వహిస్తారు. ఫిజికల్ పరీక్షలకు 27 మార్కులు కేటాయిస్తారు.

### అవసరమైన పత్రాలు

వయస్సు ధృవీకరణ పత్రం, 3వ తరగతి స్టడీ సర్టిఫికెట్, ప్రోగ్రెస్ కార్డు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఐదు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు సమర్పించాలి. మరిన్ని వివరాల కోసం 9704061725, 8008326913, 9640967943 నంబర్లను సంప్రదించవచ్చని జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి తెలిపారు.

# మేయర్ కొలగాని శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన 'జనతా' ప్రతినిధులు



కరీంనగర్, ఫిబ్రవరి 26: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా ఎన్నికైన కొలగాని శ్రీనివాస్‌ను గురువారం మానేరు 'జనతా' ఎడిటర్ యాంసాని శివకుమార్‌తో పాటు స్థానిక రిపోర్టర్లు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో 'జనతా' పత్రికలో ప్రచురితమైన కథనానికి సంబంధించిన ఫోటో ఫ్రేమ్‌ను ఆయనకు జ్ఞాపకంగా అందజేశారు. నగర ప్రథమ పౌరుడిగా ఆయన ఆధ్వర్యంలో కరీంనగర్ నగరం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మేయర్ కొలగాని శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలుపుతూ నగరాభివృద్ధికి ప్రజలు, మీడియా సహకారం అవసరమని పేర్కొన్నారు.

# రెండో డివిజన్ అభివృద్ధిపై ప్రజల్లో ఆశలు

## సమతుల్య వసతుల కోసం మేయర్ దృష్టి కోరుతూ స్థానికుల వినతి

కరీంనగర్ ప్రతినిధి: కరీంనగర్ నగరం స్మార్ట్ రోడ్లు, ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో, మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న రెండో డివిజన్ (తీగలగుట్టపల్లి పరిధి) ప్రజలు కూడా సమతుల్య అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్నారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ పరిధిలో ఈ డివిజన్ లేకపోవడంతో ఆ నిధులు అందకపోయినా, ఇతర వనరుల ద్వారా అభివృద్ధి చేర్చాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామపంచాయతీగా ఉండి నగరపాలక సంస్థలో విలీనమైన తర్వాత ఈ ప్రాంతంలో జనాభా పెరిగింది. కొత్త కాలనీలు ఏర్పడ్డాయి. అయితే మౌలిక వసతులు అదే స్థాయిలో అభివృద్ధి చెందలేదని ప్రజలు చెబుతున్నారు. అనేక కాలనీల్లో సీసీ రోడ్లు లేకపోవడం, సమగ్ర డ్రైనేజీ వ్యవస్థ లేమితో వర్షాకాలంలో మురుగునీరు రోడ్లపైకి రావడం సమస్యగా మారుతోంది. తాగునీటి పైప్‌లైన్ల విస్తరణ పూర్తికాకపోవడం వల్ల కొంతమంది నివాసితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ అవసరమని స్థానికులు సూచిస్తున్నారు. డివిజన్ విస్తీర్ణం పెరిగినా మున్సిపల్ సిబ్బంది సంఖ్య పెరగలేదని ప్రజలు పేర్కొంటున్నారు. వీధుల్లో డస్ట్‌బిన్లు లేకపోవడం, చెత్త సేకరణలో అంతరాయాలు ఏర్పడడం వల్ల పారిశుధ్య సమస్యలు తలెత్తుతున్నాయని అంటున్నారు. పండుగలు, వేడుకల సమయంలో ఈ సమస్యలు మరింత స్పష్టంగా కనిపిస్తున్నాయని స్థానికుల అభిప్రాయం. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో భద్రతా చర్యలు బలోపేతం చేయాలని ప్రజలు కోరుతున్నారు. సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ, సీసీ కెమెరాల ఏర్పాటు అవసరమని సూచిస్తున్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం మూడేళ్లుగా కొనసాగుతుండటంతో దుమ్ము, ధూళి, ట్రాఫిక్ అంతరాయాలు ప్రజలకు ఇబ్బందిగా మారాయి. పనులు వేగవంతం చేసి తాత్కాలిక ఉపశమన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. అంతర్గత రహదారుల నిర్మాణం, సమగ్ర డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్ విస్తరణ, మున్సిపల్ సిబ్బంది పెంపు, సీసీ కెమెరాలు, వీధిదీపాల ఏర్పాటు, పారిశుధ్య చర్యలు, రైల్వే బ్రిడ్జి పనుల వేగవంతం వంటి అంశాలను స్థానికులు ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. తమ డివిజన్ కార్పొరేటరే మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో సమస్యలు పరిష్కార దిశగా చర్యలు చేపడతారని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నగర అభివృద్ధి పటంలో రెండో డివిజన్ కూడా సమాన స్థానం పొందేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలి: ఎమ్మెల్యే కవ్వంపల్లి

కరీంనగర్, ఫిబ్రవరి 26: తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలను అధికారులు, ధర్మకర్తలు సమన్వయంతో నిర్వహించి విజయవంతం చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం ఆలయాన్ని సందర్శించిన ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో నిర్మించిన ప్రహరీ గోడను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు, జాతర సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, రవాణా, భద్రత వంటి ఏర్పాట్లు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బండారుపలెల్లి లక్ష్మణ్, కార్యనిర్వహణాధికారి నాగుల అనిల్ కుమార్, ధర్మకర్తలు గాజుల అంజయ్య, బుత్కూరి శ్రీనివాస్, కందుకూరి లక్ష్మిరాజం చారి, జినుక శ్రీనివాస్, కవ్వంపల్లి మహేష్, గోలి లక్ష్మి, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి మల్లేశం, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోగూరి నర్సింహారెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శి మామిడి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



### ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే పాల్గొన్నారు

గంగాధర మండలం చిన్న ఆచంపల్లి గ్రామంలోని శ్రీ సీతారామాలయంలో సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ సహిత నవగ్రహ ధ్వజస్తంభ శిఖర ప్రతిష్ఠ మహోత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఊట్కూరి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పురం రాజేశం, పార్టీ నాయకులు రామిడి రాజిరెడ్డి, చెల్లోజు రాజు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ విప్లవంతో ప్రపంచం కుగ్రామం: ఎమ్మెల్యే కవ్వంపల్లి

కరీంనగర్, ఫిబ్రవరి 26: డిజిటల్ విప్లవంతో ప్రపంచ గతి మారిపోయిందని, ఇంటర్నెట్ ప్రభావం ప్రతి ఒక్కరి జీవితంపై స్పష్టంగా కనిపిస్తున్నదని టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆదర్శనగర్‌లో వి. సాయి సుమంత్ రూపొందించిన 'పల్లె యాప్'ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటర్నెట్ వల్ల ప్రపంచం కుగ్రామంగా మారిపోయిందని, స్థానిక వార్తలతోపాటు జాతీయ, అంతర్జాతీయ విశేషాలను క్షణాల్లో తెలుసుకునే అవకాశాన్ని సాంకేతికత కల్పించిందన్నారు. డిజిటల్ మార్పులు వర్తమానాన్నే కాదు భవిష్యత్తును కూడా ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రామీణ అవసరాలను దృష్టిలో పెట్టుకుని పల్లె యాప్ రూపుదిద్దుకోవడం శుభపరిణామమని అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతాల వార్తలు, విద్యా అవకాశాలు, ఉద్యోగ సమాచారంతో పాటు చిరు వ్యాపారులకు ప్రకటనలు, పోస్టర్ల రూపకల్పన వంటి సేవలను ఈ యాప్ ద్వారా అందించడం సంతోషకరమన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, చిన్న వ్యాపారులకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత




ఊట్కూరి నరేందర్ రెడ్డి, కరీంనగర్ నియోజకవర్గ మాజీ ఇంచార్జీ పురమల్ల శ్రీనివాస్, 27వ డివిజన్ కార్పొరేటర్ శ్యామల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనంతరం కరీంనగర్‌లోని కొండ సత్యలక్ష్మి గార్డెన్స్‌లో జరిగిన కే.ఎస్. అనంతాచార్య కుమార్తె వివాహ వేడుకకు ఎమ్మెల్యే హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# కరీంనగర్ కొత్త కలెక్టర్‌గా చిత్ర మిశ్రా నియామకం



కరీంనగర్, ఫిబ్రవరి 26: తెలంగాణ ప్రభుత్వ పరిపాలనలో భాగంగా కరీంనగర్ జిల్లాకు కొత్త కలెక్టర్‌గా ఐఏఎస్ అధికారి చిత్ర మిశ్రా నియమితులయ్యారు. 2019 బ్యాచ్‌కు చెందిన తెలంగాణ కేడర్ ఐఏఎస్ అధికారి అయిన ఆమె త్వరలోనే బాధ్యతలు స్వీకరించనున్నారు. చిత్ర మిశ్రా 2020--21 కాలంలో నాగర్‌కర్నూల్ జిల్లాలో శిక్షణ పొందారు. అనంతరం జూన్ 2021 నుంచి ఫిబ్రవరి 2024 వరకు నిజామాబాద్ జిల్లాలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్)గా పనిచేశారు. అదే సమయంలో సెప్టెంబర్ 2021 నుంచి జూలై 2023 వరకు నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు (ఖీూజ) నిర్వర్తించారు. తదుపరి ఆమె ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటీడీఏలో సేవలు అందించారు. తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా స్వస్థలంగా కలిగిన చిత్ర మిశ్రా పరిపాలన అనుభవం కలిగిన అధికారిగా గుర్తింపు పొందారు. కరీంనగర్ జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, పరిపాలన వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఆమె నాయకత్వం ఉపయోగపడుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ జిల్లా పరిపాలనను ముందుకు తీసుకెళ్లనున్నారు.

# నకిలీ పత్రాలతో భూకబ్జా: ఇద్దరి అరెస్ట్, రిమాండ్

కరీంనగర్ (కొత్తపల్లి), ఫిబ్రవరి 26: నకిలీ పత్రాలు సృష్టించి అక్రమంగా భూమిని విక్రయించిన కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు కొత్తపల్లి సీఐ బిల్లా కోటేశ్వర్ తెలిపారు. నగర శివారులోని రేకుర్తి పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం రేకుర్తి పరిధిలోని సర్వే నెంబర్ 49లో గోవర్ధన్ అనే వ్యక్తికి చెందిన 343 గజాల స్థలం ఉంది. బాధితుడు ఈ భూమిని 2002లో కొనుగోలు చేసినట్లు తెలిపారు. అయితే ఆ స్థలంపై కన్నేసిన ఎలగందల్ సయీద్, సంబంధిత గ్రామ పంచాయతీ నుంచి అనుమతులు పొందినట్లుగా నకిలీ పత్రాలు సృష్టించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ పత్రాల ఆధారంగా భూమిని కబ్జా చేసి, ఇతరులకు విక్రయించి నగదు వసూలు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో నకిలీ పత్రాలపై సాక్షిగా సంతకం చేసిన అబ్దుస్ సమీ పాత్రను కూడా పోలీసులు గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ప్రధాన నిందితుడు ఎలగందల్ సయీద్, సాక్షిగా సహకరించిన అబ్దుస్ సమీని అరెస్ట్ చేశారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి వారికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. భూకబ్జాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఈ కేసులో మరికొందరి ప్రమేయంపై కూడా విచారణ కొనసాగుతోందని తెలిపారు.



EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com